నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
గురువారం 20 ఫిబ్రవరి 2025 పేజీలు 8


8 లో...

కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి

నాటుసారా నిర్మూలిద్దాం.. ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మిద్దాం

గంజాయి, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి - బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి - నాటుసారా తయారీ, వినియోగ నిర్మూలనే లక్ష్యంగా 'నవోదయం-2.0'

ప్రారంభోత్సవంలో మంత్రులు కొల్లు రవీంద్ర, డా. స్వామి - ఒంగోలులో జరిగిన ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు, అధికారులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎక్సైజ్, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. ఇందుకోసమే 'నవోదయం-2.0' కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. నాటుసారా తయారీ, వినియోగాన్ని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 'నవోదయం-2.0' రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని బుధవారం ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో ప్రారంభించిన ప్రతి కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అవుతున్నట్లు చెప్పారు. అందుకే ఈ కార్యక్రమాన్ని కూడా ఒంగోలులో ప్రారంభించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. మన దేశానికి, రాష్ట్రానికి యువతే అంత్యంత ముఖ్యమైన సంపద అ వ్యాఖ్యానించారు. వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, ప్రజలపై ఉందన్నారు. గతంలో 2016లో నవోదయం కార్యక్రమంతో దాదాపు 10 జిల్లాల్లో నాటు సారాను నిర్మూలించామని చెప్పారు. ఆరు నెలల్లో నూరు శాతం గంజాయి రహిత రాష్ట్రంగా ఏపిని తయారు చేసేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. గంజాయి, డ్రగ్స్, నాటుసారా వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన

మిగతా 3లో

ఒంగోలు కార్పొరేషన్‌ను నాశనం చేశారు

ఐదేళ్ల పాలనలో అభివృద్ధిలో నగరం ఆమడదూరం - పేరుకుపోయిన పన్నులు, ట్యాకులు, అద్దెలు

రూ.49 కోట్లు బకాయిలు వసూళ్ళు చేయాల్సిందే - ఒంగోలు అభివృద్ధి చెందాలంటే ఆదాయం పెరగాలి

మరో ఆరు నెలల్లో ఒంగోలు రూపురేఖలు మారుస్తా - 2025-26 బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఐదేళ్ళ వైసిపి పాలనలో ఒంగోలు నగరపాలక సంస్థను సర్వ నాశనం చేశారని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మండిపడ్డారు. ఓఎంసి పీకల్లోతు లోటు బడ్జెట్‌లోకి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నగర మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరిగిన నగరపాలకసంస్థ 2025-26 బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో పాటు సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్‌లు పాల్గొన్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఒంగోలు మున్సిపాలిటీ భ్రష్టు పట్టిందన్నారు. ఒఎంసికి రావాల్సిన బకాయిలు రూ 49 కోట్లకు మేర పేరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలనలో ఒఎంసికి ఎవ్వరు అద్దెలు, ట్యాకులు, పన్నులు కట్టవద్దని చెప్పి వారిని కట్టనివ్వకుండా చేశారన్నారు. దీంతో ఒఎంసి లోటు బడ్జెట్‌లోకి వెళ్లిందన్నారు. ఆస్తి పన్ను రూ.49 కోట్లకు గాను రూ.25 కోట్లు వసూళ్ళు అయ్యిందన్నారు. దుకాణాల అద్దెలు రూ.12 కోట్లు పెండింగ్‌లో

మిగతా 3లో

దళిత, రైతు ద్రోహి జగన్‌రెడ్డి

అయిదేళ్ల వైసిపి పాలనలో అన్నదాత కన్నీరు

ఇప్పుడు రైతుల వద్దకు వెళ్లి జగన్ మొసలి కన్నీరు

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ గుంటూరులో డ్రామాలు

అన్నదాత సంక్షేమానికి కట్టుబడి పథకాలు అమలు

జగన్ భాష మార్చుకోవాలి, నిందితుడు వంశీకి వత్తాసు పలకడం సిగ్గుచేటు

రెడ్ బుక్‌ను తలుకుంటే వైసిపి శ్రేణుల్లో వణుకు తప్పదు

మద్యం కుంభకోణంపై సిఐడితో విచారణ

త్వరలో అందరి లెక్కలు తేలుస్తాం, చట్టం ముందు దోషులను నిలబెడతాం

మీడియాతో రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, డాక్టర్ డోలశ్రీబాల వీరాంజనేయస్వామి

8 లో...

Smt.B.PADMAVATHI
Hon'ble Member of APSCPCR
on19 February 2025
8 లో...

బాలల సంరక్షణ మనందరి బాధ్యత

8 లో...

సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటా

ఆలపాటిని గెలిపించడమే కూటమి లక్ష్యం

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు ఆలపాటి రాజాను గెలిపించ డమే కూటమి లక్ష్యమని బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. బుధవారం కొల్లూరులోని ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్లో జరిగిన సమావేశంలో పార్థసారథి, మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కూటమి అభ్యర్థయిన ఆలపాటికి మొదటి ప్రాధాన్యత ఓటు వెయలన్నారు.

విద్యాభివృద్ధికి రెండో రోజు జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం శివారు గోకర్ణ మఠం యూపీ ఎంపీ పాఠశాలలో రెండవ రోజు బుధవారం జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం పై అంగన్వాడి కార్యకర్తలకు జరుగుతున్న కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ 2 శేషగోపాలం పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఈ శిక్షణా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని చెప్పారు ఎక్కడ నేర్చుకున్నా విషయాలు అంగన్వాడి వర్కర్లందరూ వారి సెంటర్లలో అమలు జరపాలని వారికి పలు చూసినలు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జరుగుతున్న వసతులను పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్పీలు సిహెచ్ గణేష్ రావు, ఎం .తులసీదాస్, ప్రసూన్న, గౌరీ జ్యోతిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ మహారాజ్, రామకృష్ణ పరమహంస జయంతి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం భీమా వారి పాలెం పార్క్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బండ్రెడ్డి రజని శివాజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన యొక్క గొప్ప వ్యక్తిత్వం గురించి వివరించారు. ఈ సందర్భంగా రజని మాట్లాడుతూ భారతదేశాన్ని పాలించిన అత్యంత ధైర్యవంతుడు, ప్రగతిశీల పాలకొల్లు ఒకరైన చత్రపతి శివాజీ జయంతి పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 19న చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి జరుపుకుంటున్నామని తెలిపారు. హిందూ ధర్మం కోసం ఆయన చేసిన ధైర్య సాహసాలు హిందూ బంధువులకు వివరించి శుభాకాంక్షలు తెలియచేశారు. అలాంటి వ్యక్తిని ఎప్పుడు గుర్తు పెట్టుకోవాలి అన్నారు. అనంతరం విజయలక్ష్మి పురం రామకృష్ణ భక్త సమాజం మందిరంలో రామకృష్ణ పరమహంస జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ల

డాక్టర్ లలిత్‌సాగర్ సన్మానించిన టీడీపీ నాయకులు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, కడియాల హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ను టిడిపి నాయకులు సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే యూరాలజీ వైద్యవిభాగ సేవలందించడంలో టాప్ 5 కిడ్నీ సర్జన్ గా నిలిచినందుకు గాను టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'టైమ్స్ ఐకానిక్ ఆఫ్ హెల్త్ కేర్' అవార్డును పొందిన యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కి చిత్రపటం అందజేసి తిరుమల ప్రసాదం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో దర్శి నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి గుర్రం బాలకృష్ణ,పార్లమెంట్ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు,పార్లమెంట్ అధికార ప్రతినిధి వల్లభనేని సుబ్బయ్య,గుదే వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు.

పరిశా మరణం బాధాకరం: తాండ్ర

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ పిట్టలవానిపాలెం మండలం గౌడపాలెంకు చెందిన పరిశా శ్రీనివాసరావు శివపార్వతిల పెద్ద కుమారుడు వెంకటేశ్ రాజస్థాన్‌లో ఫీల్డ్ ఫైరింగ్ ప్రాక్టీసు చేస్తూ దురదృష్టవశాత్తు మరణించటం బాధాకరం అని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు తెలియజేశారు. పరిశ శ్రీనివాసరావు శివపార్వతి లకు పుట్టిన ఇద్దరు కుమారులు వెంకటేష్, గోపీకృష్ణ లను దేశ రక్షణ కోసం సైన్యంలో చేర్పించటం గర్వకారణం అని, అయితే అనుకోకుండా ఫీల్డ్ ఫైరింగ్ ప్రాక్టీసు లో జరిగిన దుర్ఘటనలో వారి పెద్ద కుమారుడు వెంకటేశ్ ను కోల్పోవటం వారి కుటుంబానికి తీర్చలేని లోటు అని తెలిపారు. దుర్ఘటనలో మరణించిన అమర సైనికుని మరణం గురించి ఎప్పటికప్పుడు కుటుంబ సభ్యులతో ను అధికారులతో ను మాట్లాడుతున్నట్లు ఎంపీటీసీ తాండ్ర తెలియ జేశారు. రేపు అనగా 20 ఫిబ్రవరి 2025 వ తేదీన ఉదయానికి అమర సైనికుడు వెంకటేశ్ పార్థివ దేహం పిట్టలవానిపాలెం గౌడ పాలెం లోని వారి స్వగృహానికి రావచ్చు కనుక దేశ ప్రేమికులు అందరూ రేపు జరుగు అంతిమ యాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు లు పాల్గొన్నారు.

మా గోడు ఆలకించండి ఎమ్మెల్యే సార్

బాపట్ల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వంలో చిరుద్యోగులమైన మాకు ఒకటో తారీఖున జీతం అందుకుంటున్నాము అన్న ఆనందం 8 నెలలు గడవకముందే నూతన విధానాన్ని అమలు చేస్తున్నట్టు వస్తున్న ప్రచారం ను నిలుపుదల చేస్తూ మమ్మల్ని ఆప్కాసులోనే కొనసాగించాలని, కాంట్రాక్ట్ విధానంలో పొందుపరిస్తే వారు సమయానికి జీతభత్యాలు ఇవ్వరని, పిఎఫ్, ఈ ఎస్ ఐ సదుపాయం, ఉద్యోగ భద్రత ఉండదని బాపట్ల పురపాలక సంఘం పారిశుద్ధ కార్మికులు నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఇంటి వద్దకు చేరుకొని ఆప్కాస్ లో కొనసాగించమని విజ్ఞప్తి చేస్తూ అర్జీ అందించారు. అర్జీ అందించిన వారిలో కామాక్షి, సాల్మన్, అల్లా బక్షి, నరసమ్మ, సంజీవులు తదితరులు ఉన్నారు.

వెంకటేష్‌కు సంతాపం తెలిపిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల, మేజర్‌న్యూస్: దేశ సేవలో మరువలేని త్యాగంతో నేను సైతం అంటూ ముందుకెళ్లి అసువులు బాసిన పిట్టల వాని పాలెం గౌడ పాలెం కు చెందిన సైనికుడు పరిశా వెంకటేష్ అమరుడుగా నిలిచారని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. చిన్న వయసులోనే దేశ సేవలో అంకితమై పనిచేయటం గర్వ కారణమని తెలిపారు. రాజస్థాన్ లో బాధ్యతలు నిర్వర్తిస్తూ విధి నిర్వహణలో అనుకోని సంఘటనలో మృత్యువాత పడటం బాధ కలిగిస్తుందన్నారు. వెంకటేష్ సోదరుడు కూడా సైన్యంలో పనిచేస్తూ ఆ కుటుంబం సేవకు పునరంకితమై పనిచేస్తుందని తెలిపారు. మంచి భవిష్యత్తు ఉన్న వెంకటేష్ ను కోల్పోవడం విచారకరమన్నారు. వెంకటేష్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఆ కుటుంబానికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.

హ్యాండ్ బాల్ పోటీల్లో కళాశాలకు తృతీయస్థానం

రేపల్లే, మేజర్‌న్యూస్: మన కళాశాల హ్యాండ్ బాల్ క్రీడాకారులు ఏ ఎన్ యు స్థాయిలో విజయం సాధించటం ఎంతో అభినదనీయమని ఏ.బి.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి.రవి చంద్ర కుమార్ అన్నారు. బుధవారం యూనివర్సిటీలో అంతర్ కళాశాల హ్యాండ్ బాల్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాగా కష్టపడి మంచి విజయాలు సాధించి కలశాలకు మంచి పేరు తేవాలని సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్ బాల్ పురుషుల జట్టుకు ఎంపికైన క్రీడాకారులు బి మల్లికార్జున ఫస్ట్ బీకాం, ఎస్ శ్రీ మనోహర్ ఫస్ట్ బి ఏ ఎంపిక అవ్వటం ఎంతో సంతోషకరమని ఇలాంటి విజయాలు క్రీడలలో సాధించటం ద్వారా క్రీడా కోటా వల్ల మంచి ఉద్యోగాలను పొందవచ్చని క్రీడా కారులకు సూచించారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతరకలశాల హ్యాండ్ బాల్ పురుషుల పోటీలు గత రెండు రోజులుగా విశ్వవిద్యాలయ క్యాంపస్ లోని ఫార్మసి కళాశాల వారి ఆధ్వర్యంలో జరిగిన .ఈ పోటీలలో మొత్తం 10 జట్లు గుంటూరు,ప్రకాశం పాత జిల్లాలు పాల్గొన్నాయి . ఈ పోటీలు నాక్ అవుట్ కం లీగ్ పద్ధతిలో జరిగినవి. ఈ పోటీలు చాలా రసకందాయకంగా జరిగినవి. ఈ పోటీలలో రేపల్లె ఏబీఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ జట్టు మంచి ప్రతిభ కనబరిచి. నాకౌట్ నుండి లీగ్ దశకు చేరటం జరిగినది. ఈ లీగ్ దశలో ఎంతో క్రీడా నైపుణ్యంతో ఆడి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ స్థాయిలో తృతీయ స్థానం సాధించడం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ కోటేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్.ఎం.బుజ్జిబాబు, డాక్టర్.ఎం.నరసయ్య ,ఎం.నిరంజన్ అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది క్రీడాకారులను ఘనంగా సత్కరించారు.

రెండేళ్ల లోపు నాటి విద్యుత్తు సమస్యలు పరిష్కారం

అద్దంకి, మేజర్‌న్యూస్: రెండేళ్ల లోపు ఉన్న విద్యుత్తు సమస్యలను పరిష్కరించేందుకు వినియోగదారుల ఫోరం కృషి చేస్తుందని చైర్పర్సన్ విక్టర్ ఇమ్మానియేలు అన్నారు. సింగరకొండ రహదారిలోని విద్యుత్తు కార్యాలయం వద్ద బుధవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు వినియోగదారులు నుంచి ఫిర్యాదులు స్వీకరణ తోపాటు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ 2020లో ఈ సంస్థను ప్రభుత్వమే ప్రారంభించిందన్నారు. విద్యుత్తు మీటర్లలో పొరపాట్లు, చెడిపోవటం, కిందకు వేలాడుతున్న విద్యుత్తు తీగలు, లో-వోల్టేజీ, ప్రాణాంతక నియంత్రికలు,అదనపు బిల్లులు వంటి సమస్యలను వినియోగదారులు ఫోరం పరిష్కరిస్తుందన్నారు. గతంలో ఇలాంటి ఫిర్యాదుల పరిష్కారం కోసం తిరుపతి వెళ్లాల్సివచ్చేదని, ఇపుడు ఆ కార్యాలయం విజయవాడ సమీపంలోని గుణదల వద్ద ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఎస్ఈ జీవీ ఆంజనేయులు, ఈఈ నల్లూరి మస్తాన్ రావు, సాంకేతిక సభ్యులు కె.వెంకటకృష్ణ, ఆర్థికసభ్యులు ఆర్సిహెచ్ శ్రీనివాసరావు, స్వతంత్ర సభ్యులు సునీత, విద్యుత్తు డీఈఈ దామోదర్, ఏఈలు బాలకోటేశ్వరరావు, మైలా శ్రీనివాసరావు, ఎన్. శ్రీనివాసరావు, ఆర్ఎఎస్. శివప్రసాద్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చందలూరు విద్యార్థికి మొదటి బహుమతి

దర్శి, మేజర్‌న్యూస్: బాలల మహోత్సవం లో చందలూరు జడ్. పి హై స్కూల్ విద్యార్థిని లు మొదటి బహుమతి ని సాధించారు. ఆదివారం జరిగిన, జిల్లాస్థాయి, బాలల మహోత్సవములో , జడ్పీ హెచ్ ఎస్ పాఠశాల చందలూరు కు చెందిన,... విద్యార్థినిలు, దేశభక్తి గేయాలలో, ఫస్ట్ ప్లేస్ సాధించారు.టీమునకు, ప్రధానోపాధ్యాయులు జి గురు ప్రసాద్, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునులు, అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా, మంచిగా ప్రతిభ చూపించాలని, ఆకాంక్షించారు.

టిడిపి కార్యకర్తను పరామర్శించిన డాక్టర్ లలిత్‌సాగర్

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తనంచింతల గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు సత్యం సోదరుడు కుమారిశెట్టి కోటేశ్వరరావు యాక్సిడెంట్ గురై నరసరావుపేట లోని నెల్లూరు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూన్నారు. అయన ను టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ బుధవారం పరామర్శించారు.తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ భరోసా ఇచ్చారు.ఆయన వెంట క్లస్టర్ ఇంచార్జ్ అంకయ్య, మండల టిడిపి నాయకులు సానే సుబ్బయ్య, కుమ్మరిశెట్టి సుబ్బు, సానే గణపతి తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్య పరిశీలించిన ఎంపిడివో

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలం లోని గోపాలపురం ఎస్టీ కాలనీ వద్ద మురుగు సమస్యను ఎంపీడీవో సింగయ్య బుధవారం పరిశీలించారు. ఎస్టీలు నివాసం ఉంటున్న ప్రాంతంలో పారిశుద్ధ్య సమస్య ఎక్కువైంది. ఇళ్లలో నుంచి వచ్చే మురుగునీరు దిగువకు వెళ్లే అవకాశం లేదు. దీంతో రహదారి అంచుల్లో పేరుకుంది. దుర్వాసన తోపాటు దోమకాటు పెరిగినట్లు స్థానిక మహిళలు గగ్గోలు పెట్టారు. స్పందించిన ఎంపీడీవో బి.సింగయ్య బుధవారం మధ్యాహ్నం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మురుగునీటి కుంటలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా రెండుచోట్ల ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి చెన్నయ్యకు సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారాను నిర్మూలిద్దాం.. ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మిద్దాం

మొదటి పేజీ తరువాయి కల్పిస్తామని చెప్పారు. అభివృద్ధి పరంగానూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించుకున్నామని చెప్పారు. నీటి వనరులను సమర్ధంగా వినియోగించుకోవడం ద్వారా రాష్ట్రాన్ని సశ్యశ్యామలం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పెట్టుబడులను ఆహ్వానించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పడుతున్న శ్రమను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఇప్పటికే గృహ నిర్మాణం, గుంతలు రహిత రోడ్లు, ఉద్యోగ, ఉపాధిపై ప్రత్యేక కార్యాచరణ ప్రకటించామని, తాజాగా రాష్ట్రాన్ని నవోదయం వైపు అడుగులు వేయించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని మంత్రి వివరించారు.

ఈగల్ వ్యవస్థను ఏర్పాటు రూ.100 కోట్లను కేటాయింపు: మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

ఆంధ్రప్రదేశ్‌ను నాటుసారా, డ్రగ్స్, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి, ఎక్సైజ్ శాఖ మంత్రి పని చేస్తున్నారని మంత్రి శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. అందుకే ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసి బడ్జెట్లో రూ.100 కోట్లను కేటాయించినట్లు చెప్పారు. యువత నిర్వీర్యం కాకూడదనే ఆలోచనతోనే ప్రభుత్వం ఇన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎక్సైజ్ అధికారులు కూడా ఇదే స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన చెప్పారు. గత ఐదేళ్లలో మారుమూల ప్రాంతాల్లోని కాలేజీలలో కూడా డ్రగ్స్ దొరికిన సందర్భాలు ఉన్నాయని, ఈ పరిస్థితిని సమూలంగా మార్చడంపై దృష్టి సారించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

మత్తుకు యువత దూరంగా ఉండాలి:

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెటుకోవాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు సూచించారు. జిల్లాలో ఏ రూపంలోనూ మాదకద్రవ్యాలు లేకుండా చేసేలా చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగానికి సహకరించాలని విద్యార్థులకు చెప్పారు.

నాటుసారా నిర్మూలన మనందరి బాధ్యత

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

పశ్చిమ ప్రాంతంలోని మారుమూల గిరిజన ప్రాంతాలలో నాటుసారా తయారీని పూర్తిస్థాయిలో నిర్మూలించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. డ్రగ్స్, నాటుసారా తయారీ, వినియోగాన్ని గుర్తిస్తే ఆ సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు:

ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్

మాదకద్రవ్యాలు, నాటుసారా వినియోగం వలన కలిగే అనర్థాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ అన్నారు. భవిష్యత్తు ఆశలను, ఆరోగ్యాన్ని డ్రగ్స్, నాటుసారా దెబ్బతీస్తాయని చెప్పారు.

మన ఆరోగ్యం మన చేతుల్లోనే:

దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ

ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధతోనే ప్రభుత్వం నాటుసారా, ఇతర డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మన ఆరోగ్యం, మన కుటుంబ సభ్యుల ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. దేశ భవిష్యత్తుకు ఆధారమైన యువత నాటుసారా, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.

నాటుసారా, గంజాయి, డ్రక్స్ నిర్మూలనకు చర్యలు: కలెక్టర్

నాటుసారా, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. వీటికి బానిసలుగా మారి భవిష్యత్తును, ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దని సూచించారు. అటవీ ప్రాంతాలలో నాటుసారా తయారీ కాకుండా సిబ్బంది మరింత దృష్టి సారించి నాటుసారా రహిత జిల్లాగా ప్రకాశం జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.

నాటుసారా, గంజాయి రవాణాపై నిఘా:

ఎస్పీ ఏఆర్ దామోదర్

నాటుసారా, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు తెలియని వయసులో బానిసలై కొంత మంది యువత తమ ఆరోగ్యాన్ని, కెరియర్‌ను నాశనం చేసుకుంటున్నారని, యువత డ్రగ్స్‌ను వారి దరిచేరనీయరాదని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ తెలిపారు. ఒకసారి డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాలు గుర్తెరిగి క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. జిల్లాలో డ్రగ్స్, గంజాయి, నాటుసారా నిర్మూలన కొరకు పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్‌శర్మ మాట్లాడుతూ నవోదయం కార్యక్రమం ప్రాధాన్యాలను, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.

కౌన్సిలింగ్‌తో బయటపడ్డాం

గంజాయికి బానిస అయ్యి ఆరోగ్యాన్ని, కుటుంబ సభ్యుల ప్రేమను కోల్పోయిన తమకు ఎక్సైజ్ అధికారులు కౌన్సిలింగ్ ఇప్పించారని, తిరిగి బాధ్యతాయుతమైన బిడ్డలుగా, తల్లిదండ్రుల ఆశలకు ప్రతిరూపాలుగా జీవించేలా చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా ముగ్గురు యువకులు సభా వేదిక సాక్షిగా వివరించారు.

పోస్టర్లు ఆవిష్కరణ

నాటుసారా, డ్రగ్స్, గంజాయి వినియోగించడం వలన కలిగే దుష్ప్రభావాలను తెలియజేస్తూ సమాజంలో చైతన్యం నింపేలా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని ఈ సందర్భంగా మంత్రులు, ఉన్నతాధికారులు విడుదల చేశారు. ఈ దిశగా ముద్రించిన పోస్టర్లను కూడా వారు ఆవిష్కరించారు. ఈ పాట రచించిన కడప జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వినోద్‌ను మంత్రి కొల్లు రవీంద్ర ఈ సందర్భంగా సత్కరించారు. నాటుసారా, ఇతర మాదక ద్రవ్యాలను తాము వినియోగించబోమని, సమాజంలోనూ వాటి బారిన పడకుండా తమ వంతు బాధ్యతగా ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఖాజా మొహియుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఒంగోలు కార్పొరేషన్‌ను నాశనం చేశారు

మొదటి పేజీ తరువాయి ఉన్నాయి. కేవలం రూ.54 లక్షలు మాత్రమే వసూళ్లు అయ్యాయన్నారు. ఒఎంసికి రావాల్సిన డబ్బును రాకుండా చేసి ఒంగోలు అభివృద్ధిని అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా ఒంగోలు అభివృద్ధి జరగాలనే సంకల్పంతో నిధులు కోసం సీఎం నారా చంద్రబాబునాయుడు కలిశానని, సంబంధిత మంత్రులను కూడా కలిసి విన్నవించానన్నారు. రాబోయే 6 నెలల్లో ఒంగోలు రూపురేఖలు మారుస్తానని అన్నారు. ఒఎంసికి రావల్సిన రూ.49 కోట్లు వసూళ్ళు చేయాల్సిందేనని తెగేసి చెప్పారు. ఒఎంసికి ఆదాయం పెరిగితేనే ఒంగోలు నగరం అనుకున్న విధంగా అభివృద్ధి చేసుకోగలమని తెలిపారు. విమర్శలు చేసేటప్పుడు మన పాలన మనం ఏమి చేశామో గుర్తు చేసుకొని మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు బుజ్జి, మాధవరావు, కార్పొరేటర్లు, కమిషనర్, అధికార, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలిండియా యూనివర్సిటీ టోర్నమెంట్‌లో సత్తా చాటిన క్విస్ విద్యార్థి

ఒంగోలు, మేజర్‌న్యూస్: క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న చెందిన విద్యార్థి మధురిక బాల్ బ్యాడ్మింటన్‌లో సత్తాచాటింది. ఒంగోలులోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో సత్తాచాటిన మధురిక జేఎన్ టీయూ కాకినాడ తరపున బాల్ బ్యాట్మింటన్ టీమ్ కిప్రాతినిధ్యం వహించనుంది. తమిళనాడులోని అలగప్ప యూనివర్సిటీలో జేఎన్ టీయూ కే తరఫున ఆడనుంది. ఈ సందర్భంగా మధురికను క్విస్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అందజేసినటువంటి షెడ్యూల్ ప్రకారం ప్రకారం చిన్నారులకు టీకాలు వేయా లని, మెరుగైన వైద్యం అందించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ పద్మజ వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం యర్రగొండపాలెం మండలంలోని వెంకటాద్రి పాలెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇమినైజేషన్ రికార్డులు పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లా డారు. వైద్యం వైద్యం కోసం వచ్చిన రోగులతో మాట్లాడారు. అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.షెడ్యూల్ ప్రకారం టీకా అర్హులైన పిల్లలు, గర్భిణీల వివరాలు, గడువు తేదీలను,టీకా రికార్డులను పరిశీలించారు. వ్యాక్సిన్ కాల పరిమితి తనిఖీ చేశారు. ఐదేళ్లలోపు పిల్లలకు సకాలంలో టీకా వేయడం జరిగిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా డ్రాప్స్ లెఫ్ట్ ఔట్స్ ఉంటే గుర్తించి టీకా పూర్తి చేయాలన్నారు.టీకాలు వేయడం పూర్తిన వెంటనే నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పిల్లల బరువు, ఎదుగుదల నమోదు రికార్డులు పరిశీలించారు. పిల్లలు పౌష్ఠికాహారం సరిగా తీసుకునేలా చూడాలన్నారు. అనంతరం ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి నెలా గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ అనారోగ్య లక్షణాలతో ఉన్నవారిని గుర్తించి తగు చికిత్స అందించాలన్నారు. ఎప్పటికప్పుడు వైద్య సిబ్బంది గృహ సర్వేలు చేపడుతూ గర్భిణీ, బాలింతలు, పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని సూచించారు. వివరాలన్నీ ఇ-ఆశా యాప్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వి.కోట నాయక్, స్టాఫ్ నర్స్ శ్రీలక్ష్మి, వైద్య సిబ్బంది పి.రవి బాబు, చిన్నయ్య, నాలగాటి వెంకటరామయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నవోదయం '2.0'లో ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఒంగోలు పట్టణంలోని ఎస్పీ కార్యాల యంలో 'నవోదయం 2.0' నాటు సారా నిర్మూలన దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కా పురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు, కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, దర్శి టిడిపి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ నితీష్ కుమార్, రాష్ట్ర ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ కమిషనర్ రాహుల్ దేవ్ శర్మ, ప్రకాశం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా, ప్రకాశం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ దామోదర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రామాల్లో పూర్తిగా నాటు సారా నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మంత్రి దృష్టికి అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఔట్సోర్సింగ్ కార్మికులు జిల్లా ఇన్చార్జి మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి, బావుడా చైర్మన్, బాపట్ల ఎమ్మెల్యే ను కలసి వినతి పత్రం అందించారు. వారు ఇచ్చిన అర్జీ స్వీకరించి రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి కార్మికుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఔట్సోర్సింగ్ కార్మికులు ఇచ్చిన అర్జీలో వివరాలు ఇలా ఉన్నాయి. ఆప్కాస్ ను కొనసాగించాలి, వివిధ శాఖలు పై సంస్థల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ప్రభుత్వ పథకాలలోని అన్ని క్యాడర్ల ఉద్యోగులకు మినిమం టైమ్స్ స్కేల్ అమలు చేయాలి ఒకే పథకంలో అన్ని క్యాడర్లకు ఒకే వేతనం అమలు చేయాలి, ఇచ్చిన హామీ ప్రకారం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి, ప్రతి ఆరు నెలల కు కరువు భత్యం చెల్లించాలి సిక్ లీవులు అమలు చేయాలి, కారుణ్య నియామకాలు ఇవ్వాలి, హెచ్ఆర్‌పి పాలసీని అమలు చేయాలి, ఆప్కాస్ ను రద్దుచేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా నియమించాలని, ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించాలని కోరుతూ బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు, జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి కి, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ కు వినతి పత్రం అందించి సమస్యలను వివరించారు.గతంలో కాంట్రాక్టర్లు సక్రమంగా వేతనాలు చెల్లించకపోవడం రెన్యువల్ కి డబ్బులు వసూలు చేయటం పిఎఫ్, ఈఎస్ఐలు సక్రమంగా జమ చేయకుండా ఔట్సోర్సింగ్ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ఈ నేపథ్యంలో ఆప్కాస్ ఏర్పడిన తరువాత ఈ సమస్యలు లేకుండా అవుట్సోర్సింగ్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నాము ఆప్కాస్ రద్దు చేయబోతున్నారన్న వార్తలు ఉద్యోగులను ఆందోళనకు గురిచేస్తున్నాయి ఈ అనుచితిని ప్రభుత్వం తొలగించాలి, మా సమస్యలను పరిశీలించి పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అర్జీ ఇచ్చిన వారిలో ఒట్టికొండల లక్ష్మణరావు, ఒంగోలు రాఘవేంద్రరావు, కాకి హేమంత్ తదితరులు ఉన్నారు.

పట్టభద్రుల ఓట్ల అభ్యర్థనలో మంత్రులు కొలుసు, గొట్టిపాటి

బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టభద్రులతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ మానం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి,బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ,ఆప్ కో చైర్మన్ సజ్జా హేమలత, తెలుగుదేశం పార్టీ నాయకులు చీరాల గోవర్ధన్ రెడ్డి, బాపట్ల పట్టణ బిజెపి అధ్యక్షులు బాల నారాయణ, బాపట్ల మండలం బీజేపీ అధ్యక్షులు శ్రీరామయ్య, బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ ఉపాధ్యాయులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఎమ్ఎల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా బుధవారం యం ఎల్ ఏ అందబాబు పలు ప్రాంతాలలో పర్యటించి, పట్టభద్రులను కలసి,ఓట్లను అభ్యర్థిన్చారు.భట్టిప్రోలు మండలంలోని విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం స్కూల్, తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల,కె ఎస్ కె జూనియర్ కాలేజీలలో ఉపాధ్యాయ,లెక్చరర్లను కలిసి ఈనెల 27వ తేదీన జరగబోవు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆనందబాబు కోరారు.అనంతరం తెలుగుదేశం పార్టీకార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్లతో ఆనంద్ బాబు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అప్పగించిన 20 మంది ఓటర్లను కచ్చితంగా బూత్ వరకు తీసుకొచ్చే బాధ్యత మీరు తీసుకోవాలన్నారు. వారితో ఆలపాటి రాజా కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసే విధంగా ప్రోత్సహించాలని, ఎవరు కూడా అలసత్వం వహించకుండా ఈనాలుగు రోజులు కష్టపడి ఆలపాటి రాజా విజయంలో భట్టిప్రోలు మండలం కీలకంగా వ్యవహరించేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని దిశ నిర్దేశం చేశారు.ఈసమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా,పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు హిందీ భాషపై మక్కువ పెంచుకోవాలి

వేటపాలెం, మేజర్‌న్యూస్: పందిళ్ళ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం హిందీ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థులలో చదవడం, రాయడం,కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించడమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు. హిందీ భాషా టీచర్స్ శంఖం లలితా పరమేశ్వరి, బుద్ధి ప్రసన్నాంజనేయులు ఆధ్వర్యంలో 'హిందీ భాషా దినోత్సవ ఉత్సవాలు' విజయవంతంగా ముగిశాయి. ఈ ఉత్సవాలలో 6 నుండి 9వ తరగతి వరకు పిల్లలు పాల్గొని స్టోరీ టెల్లింగ్, గేయాలు, కవితలు, దోహాలు చక్కని అభినయం తో ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. 6వ, 9వ తరగతి విద్యార్థినులు యామిని, కోమలి, ఊహ శ్రీ, శాంత కుమారి, జస్మిత, షణ్ముఖేశ్వర్ హిందీలో దేశభక్తి, జాతీయ సమైక్యత, హిందీ భాష గొప్పతనం గురించి అభినయం ద్వారా గీతాలు ఆలపించడం జరిగింది. తొమ్మిదవ తరగతి పిల్లలు తేజస్విని, బాంధవ్య, బిందు శ్రీలత వరుసగా మన దేశ అధికార భాష అయిన హిందీ భాష గొప్పతనాన్ని గురించి గేయాల, కవితల, దోహాల ద్వారా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖరరావు, హిందీ భాషా ఉపాధ్యాయురాలు శంఖం లలితా పరమేశ్వరి మాట్లాడుతూ, స్వాతంత్ర్యోద్యమంలో దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరినీ ఏకం చేయడానికి ఎంతగానో హిందీ భాష దోహద పడిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు, ఆంగ్ల భాష ఉపాధ్యాయులు, గణిత, సైన్సు, సోషల్, వ్యాయామ ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం: ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళా సాధికారత సాధించటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం పట్టణంలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కార్యాలయంలో నిర్వహించిన ఎస్-ఎల్ఎఫ్ రిసోర్స్ పర్సన్స్ సమీక్షా సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి మెప్మా సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు మహిళలు ఆర్థికంగా ముందుకు వెళ్లాలనే దిశగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళా చైతన్యానికి పునాదులు వేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనని గుర్తు చేశారు. మహిళల అభ్యున్నత కోసం ప్రభుత్వం ఎల్లపుడు ముందుంటుందని, సున్నా వడ్డీకే రుణాలు, చిరు వ్యాపారాలకు వడ్డీ లేని రుణాలు అందించటం జరిగిందని, మహిళా సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉపాధి రుణాల విషయంలో బ్యాంకర్లతో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కారం చేస్తానన్నారు. మెప్మా కార్యాలయంలో మరమ్మతులు, మంచినీటి సౌకర్యం కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిషనర్ వెంకటదాసు, మెప్మా ప్రసాద్, స్థానిక కౌన్సిలర్ పెద్దవలి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ షానేశావలి, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, నాయకులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పక్కా గృహాల నిర్మాణ లక్ష్యంలో జాప్యం తగదు

బాపట్ల, మేజర్‌న్యూస్: పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం లక్ష్యాలను చేరుకోడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. గృహ నిర్మాణాలపై సంబంధిత శాఖ అధికారులతో బుధవారం ఆయన స్థానిక కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు. పక్కా గృహాల నిర్మాణ లక్ష్యాలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. మొదటి త్రైమాసంలో బాపట్ల జిల్లాకు 4,898 గృహాలు పూర్తి చేయాలని లక్ష్యం అన్నారు. ప్రస్తుతం 290 మాత్రమే పూర్తి చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. మిగినవన్ని మార్చిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గృహ నిర్మాణాలలో పని దినాలు కల్పించాలన్నారు. నిర్దేశించిన మాదిరిగా 90 పని దినాలు చూపి లబ్ధిదారులకు కూలి సొమ్ము చెల్లించాలన్నారు. అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు వ్యక్తిగత మరుగుదొడ్లు ప్రతి ఇంటికి ఉండాలన్నారు. నిర్మాణమైన గృహాలలో మరుగుదొడ్లు నిర్మించుకుంటే అలాంటి వారికీ త్వరగా బిల్లులు చెల్లించాలని ఆదేశించారు. లబ్ధిదారులను చైతన్యపర చడం, గృహాలు నిర్మించుకునేలా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఈఇలు, డిఈలు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యాలయాన్ని పరిశీలించిన అధికారులు

కురిచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కురిచేడు కాలేదన్నా గ్రామంలో గల కేజీబీవీ పాఠశాల నందు బుధవారం ఒంగోలు అధికారులు డిసిడిఓ హేమలత సీఎమ్ఓ సోనీ రూట్, జిల్లా ఐఇఆర్‌టి కోఆర్డినేటర్ నాగేంద్ర ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వ తరగతి ఇంటర్ విద్యార్థినీలు తప్పనిసరిగా పంచతంత్ర కార్యక్రమం యూట్యూబ్ ద్వారా విద్యాబోధనలో జరగాలని తెలిపారు. అదేవిధంగా బోధన సిబ్బందికి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత పొందేటట్లుగా వారికి తగిన ప్రణాళిక బద్దంగా విద్యాబోధన అందించాలని సూచించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్య ప్రాంగణాన్ని, పరిశుభ్రతను పరిశీలించి తృప్తి చెందారు. ఈ సందర్భంగా ఆమె వెంట పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.పద్మావతి, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్ పురంలో రీసర్వే పరిశీలన

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరరామపురం గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను డివిజనల్ రెవిన్యూ అధికారి కేశవర్ధన్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అగ్రిగోల్డ్ భూములు, దేవాదాయ శాఖ భూములు ప్రభుత్వ భూములు జాగ్రత్తగా సర్వే చేయాలని ప్రతి రైతుకు నోటీసులు జారీ చేయాలని రైతుల సమక్షంలో సర్వే చేయాలని గ్రామంలో లేని రైతులను గుర్తించాలని చూచించారు. ఈ తనిఖీలో తహశీల్దార్ దిలీప్ కుమార్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రాజేంద్ర ప్రసాద్, మండల సర్వేయర్ రమణయ్య, గ్రామ సర్వేయర్లు పులి బ్రహ్మం, శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్, గ్రామ పార్టీ ఇంచార్జ్ శ్రీను, బాలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన మణికేశ్వరం ముస్లింలు

అద్దంకి, మేజర్‌న్యూస్: విగతజీవిగా పడి ఉన్న యాచకుడి మృతదేహానికి మణికేశ్వరం ముస్లిం సోదరులు అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సంఘటన బుధవారం మధ్యాహ్నం మణికేశ్వరం పునరావాసకాలనీ వద్ద చోటు చేసుకుంది. గత కొంతకాలంగా మణికేశ్వరం పునరావాసకాలనీ వద్ద గుర్తు తెలియని వృద్ధుడు యాచనతో జీవనం సాగిస్తున్నాడు. బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ఆయన విగతజీవిగా పడి ఉన్నాడు. దీన్ని గుర్తించిన నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ కరిముల్లా పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈలోపు ముస్లిం సోదరులకు సమకూర్చాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఏఎస్ఐ జేవీవీ నాగేశ్వరరావు మృతుడ్ని పరిశీలించి శవపంచనామా నిర్వహించారు. అనంతరం ముస్లిం సంప్రదాయాలకు అనుగుణంగా ఖనన కార్యక్రమం జరిపించారు. మానవత్వం చాటుకున్న మణికేశ్వరం ముస్లిం సోదరులు షేక్ కరిముల్లా, బడావలి, షఫీ కరిముల్లా అజ్మతుల్లా, ఫర్దుల్లా.చాంద్ బాషా, మస్తాన్ వల్లి, నాగయ్య తదితరులను పలువురు అభినందించారు.

కనుల పండువగా రథోత్సవం

వేణుగోపాలస్వామిని దర్శించుకున్న భక్తులు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడులో వేంచేసియున్న శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాలు దేవదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహక కార్యదర్శి ఈదుల చెన్నకేశవరెడ్డి పర్వేక్షణలో ఆలయ అనువంశిక ధర్మకర్త జవ్వాజి విజయభాస్కరరావు ఆధ్వర్యంలో ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రథోత్సవ కార్యక్రమం ఎంతో కనుల పండుగగా ఏర్పాటు చేశారు. భారీ జన సందోహం నడుమ రథంపై శ్రీ వేణు గోపాలుడు దేవతామూర్తులతో కలిసి మాడ వీధుల్లో ఊరేగింపుగా రథయాత్ర చేస్తుంటే చూసే భక్తులకు వారి రెండు కనులకు తనవితీరనంతగా మంత్ర ముగ్ధులయ్యారు. ప్రతి ఏడాది జరిగే ఈ రథోత్సవ వేడుకలకు మండల ప్రజలే కాకుండా సుదూర ప్రాంతాల నుండి కూడా ప్రజలు పాల్గొని స్వామివారి ఆశీస్సులను పొందడం ఇక్కడ ఆనవాయితీగా జరుగుతుంది.ఎంతో నియమ ఆచారాలతో స్వామివారి ఉత్సవాలు జరుపుకొని ఏడవ రోజు జరిగే రథోత్సవ కార్యక్రమానికి ఒక ప్రత్యేకతమైన స్థానం ఉంది. రథంపై కొలువుతీరిన స్వామివారి ఉత్సవ దేవత మూర్తులను తనివి తీరా తిలకిస్తూ స్వామివారికి కానుకలు సమర్పిస్తూ పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా స్వామివారు కొలువుతీరిన రథోత్సవాన్ని లాగడానికి పోటీపడ్డారు. రథోత్సవం తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో గ్రామంలోని వీధులన్నీ కిటకిటలాయి. ఈ రథోత్సవ వేడుకలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేలా దర్శి డిఎస్పి బి.లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో తర్లుపాడు ఎస్ఐ బి.బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో రెండు రోజుల నుండి తగు ఏర్పాటలలో నిమగ్నం అయ్యారు. రథం తిరిగే మాడవీధులన్నీ స్వయంగా పరిశీలించి తగు ఏర్పాట్లను చక్కదిద్దారు. గ్రామస్తుల అందరితో కూడా సమావేశం నిర్వహించి రథోత్సవ వేడుకలు చక్కగా నిర్వహించుకున్నందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా ఉండాలంటూ తెలియజేస్తూ మేము కూడా 2 సర్కిల్ ఇన్స్పెక్టర్లు, 8 మంది సబ్ ఇన్స్పెక్టర్లతో పాటు 215 మంది పోలీస్ భారీ బందో బస్తుతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టామని అధునాతనమైన విధానాలతో గ్రామం మొత్తం 3 డ్రోన్లు, 16 సీసీ కెమెరాలు కూడా అందుబాటులో పెట్టామని రథోత్సవ వేడుకలు చక్కగానిర్వహించుకునేందుకు అందరు సహకరించాలని వివరించారు. కార్యనిర్వాహక కార్యదర్శి ఈదుల. చెన్నకేశవరెడ్డి, ఆలయ అనువంశిక ధర్మకర్త జవ్వాజి. విజయభాస్కర్ రావు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికి దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు కారంపూడి రమణాచార్యులు, సాయి మోహన్లు వేద మంత్రోచ్ఛారణతో స్వామివారి ఆశీస్సులు ఉండాలంటూ పూజలు చేశారు. అనంతరం దేవత మూర్తులతో రధంపై కొలువుతీరిన శ్రీ వేణుగోపాలుని దర్శించుకొని స్వయంగా గ్రామస్తులతో కలిసి భక్తులు రధాన్ని లాగారు. వీరితోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు స్వామివారిని పూజల్లో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు అశేషమైన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నీటిని వృథా కానివ్వరాదు

వారాబందీ విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వారాబంది విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. ఇరిగేషన్ అధికారులతో బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. మన జిల్లా సరిహద్దు 85/3 మైలు వద్ద నుంచి వస్తున్న నాగార్జునసాగర్ నీటిని నిరంతరం గమనిస్తూ ఉండాలని కలెక్టర్ చెప్పారు. వస్తున్న నీటిని పరిగణనలోకి తీసుకొని జిల్లాలో నీటి అవసరం ఉన్న ప్రాంతాలకు మళ్లించాలని దిశానిర్దేశం చేశారు. రైతులు కూడా సాగు అవసరాలకే వినియోగించుకోవాలని, నీటిని వృధా చేయకుండా అధికార యంత్రాంగానికి సహకరించేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. గత డి.ఆర్.సీ సమావేశంలో గౌరవ ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలపైనా ఈ సందర్భంగా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఈ.వరలక్ష్మి, ప్రాజెక్ట్స్ ఎస్.ఈ. నాగ మురళి, ఇరిగేషన్ ఈ.ఈ.లు, డి.ఈ.ఈలు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలసిన నూతన వెలుగు పిడి నారాయణ

ఒంగోలు,మేజర్‌న్యూస్:జిల్లా గ్రామీణబివృది సంస్థ, వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్‌గా టి.నారాయణ నియ మితులైయ్యారు. బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారి యాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు.

ఆటోలకు డ్రైవర్ పక్కన సీటు తొలగింపు

మార్కాపురం, మేజర్‌న్యూస్:పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ సైదుబాబు, రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ అంకమ్మరావు సంయుక్తంగా ఆటోల తనిఖీలు నిర్వహించారు. రోజురోజుకి పెరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటున్న తరుణంలో ఆటోలో డ్రైవర్ పక్కన అటు ఇటు ఉండే సీట్లను తీపించేశారు పోలీసులు. డ్రైవింగ్ సీట్లో డ్రైవర్ తప్ప ప్రయాణికులు కూర్చోరాదని, ఆటోలో డ్రైవర్ పక్కన ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణిస్తే తగిన చర్యలు తీసుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ చట్ట ప్రకారం వాహనాలను రోడ్లపై నడపాలని సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, మద్యం సేవించి వాహనాలు నడిపితే తగిన మూల్యం చెల్లించుకోవస్తుందని తెలిపారు. అదే రహదారిలో ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో పట్టణ, రూరల్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

క్వీస్ ఉపాధ్యాయుడు బాచిన చక్రవర్తికి డాక్టరేట్

అన్నామలై యూనివర్సిటీ నుంచి పట్టా

ఒంగోలు, మేజర్‌న్యూస్: క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఉపాధ్యాయుడు బాచిన చక్రవర్తి డాక్టరేట్ అందుకున్నారు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో డాక్టర్ ఎన్ మాధవన్ గైడ్ షిప్‌లో రూరల్ మార్కెట్ అనాలసిస్ ఫర్ కార్పొరేట్ రీటైలింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై రిసెర్చ్ చేసిన చక్రవర్తి దానిపై థీసిస్ సబ్మిట్ చేసి పీహెచ్‌డీ పట్టా సాధించారు. ఈ సందర్భంగా చక్రవర్తిని విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, హెచ్‌వోడీ డాక్టర్ కొండలరావు అభినందించారు. ఈ సందర్భంగా చక్రవర్తి క్విస్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు.

మహిళల భద్రత మనందరి బాధ్యత

- మహిళా ఫిర్యాదుల పరిష్కారానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలి
- మహిళా పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ దామోదర్ దిశా నిర్ధేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: మహిళా భద్రత మనందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. బుధవారం ఒంగోలు పోలీస్ కల్యాణ మండపంలోని అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే మహిళా పిర్యాదుదారుల పట్ల పోలీసులు ఎలా వ్యవహరించాలనే దానిపై అవగాహన కల్పించి పలు సూచనలు తెలియచేశారు. ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్లో ఉమెన్ హెల్ప్ డెస్క్ వద్ద మహిళా సిబ్బంది ఉండాలని, మహిళలు, బాలలు పోలీస్ స్టేషన్‌కు వివిధ రకాల సమస్యలతో వచ్చినప్పుడు భయపడకుండా వారి పిర్యాదులు నిర్భయంగా చెప్పగలిగే వాతావరణాన్ని పోలీస్ సిబ్బంది కల్పించాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చిన మహిళలతో మర్యాదగా, గౌరవంగా మాట్లాడాలని, వారిని ప్రత్యేకంగా ఉన్న మహిళా సహాయక కేంద్రం కూర్చోమని చెప్పి, త్రాగటానికి నీరు అందించాలని, వారి సమస్యను ఓపికగా వినాలని, సమస్యలను పరిష్కరించడానికి అన్ని విధాలా ప్రయత్నించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలో పోలీసు సిబ్బంది వెళ్లి గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఆకర్షణ ప్రేమ ప్రభావాలు, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్ స్వీయ రక్షణలపై అవగాహన కల్పించాలన్నారు. పలు విషయాలపై అవగాహన కల్పించి సిబ్బందికి ఉన్న సందేహాలను నిపుణులు నివృత్తి చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, డిసిఆర్బి సిఐ దేవ ప్రభాకర్, ఆర్ఐలు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి, ఒంగోలు టౌన్ మహిళా ఎస్సైలు రజియా సుల్తాన్, అనిత,కృష్ణ పావని, సువర్ణ, ఆర్ఎస్సై సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీఎన్

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మద్దిపాడు మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సంతనూతల పాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ కుమార్ బుధవారం పంపిణీ చేశారు. మండల పరిధిలోని ఇనమనమెల్లూరు గ్రామానికి చెందిన సుబ్బాయమ్మకు రూ 1,72,119లు, దొడ్డవరప్పాడు గ్రామానికి చెందిన పి. అభినయ చౌదరికి రూ 1.24,076లు, గార్లపాడు గ్రామానికి చెందిన మొనపాటి అంజమ్మకు రూ 2.07,870లు, గార్లపాడు గ్రామానికి చెందిన అబ్దుల్లాకు రూ.61,572 రూపాయల, నాగన్నపాలెం గ్రామానికి చెందిన స్వయంపు నరసింహకు రూ 1.24.685లు, నేలటూరు గ్రామానికి చెందిన కె.రమణమ్మకు రూ 1.87.680 లు, పెద్ద కొత్తపల్లి గ్రామానికి చెందిన కే, దివ్యకు రూ 51.309లు సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. తదుపరి స్థానిక గ్రామలలో ఇటీవల నిర్మించిన సిమెంట్ రోడ్లను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, మండల తెలుగు యువత మాజీ అధ్యక్షుడు పోతినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ మందపల్లి శ్రీనివాసరావు, ప్రభాకర్ రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షుడు నైనాల భావనారాయణ, దోప్పా శేషయ్య. జోసఫ్, గట్టి నేని అయ్యన్న. తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో సంఘటన మంత్రి మధు ఖర్జీనీ కలిసిన అప్పిశెట్టి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ సంఘటన మంత్రి మదుః ఖర్జి పార్టీ జిల్లా పర్యటనలో బాగంగా తిరుపతి వచ్చిన వారిని ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. గిద్దలూరు పట్టణ బీజేపీ పార్టీ అభివృద్ధి భవిష్యత్తులో పార్టీ విస్తరణ నూతన నాయకుల చేరికలు, బూత్ కమిటీల నియామకం, పట్టణ కార్య వర్గ నియామకం పలు పట్టణ ప్రజా సమస్యలు పరిష్కారం గురించి వివరించగా మధుకర్జి పార్టీ నుంచి పూర్తి సహకారం అందేలా చూస్తామని హామీ యివ్వడం జరిగింది.

వేణుగోపాలుడిని దర్శించుకున్న అన్నా

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి రథోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కర రావు పూలమాలతో సాదర స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో సురెడ్డి సుబ్బారెడ్డి, మురారి వెంకటేశ్వర్లు, కుందూరు శ్రీకాంత్ రెడ్డి, వాగిచర్ల మురళి, కోప్షన్ అక్బర్ వలి, కొలగట్ల రామ కృష్ణారెడ్డి, వన్నెబోయిన బాలయ్య, బాసాని గాలిరెడ్డి, తాతిరెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం వెళ్లే భక్తులకు నేడు ఉచిత ఔషధాలు పంపిణీ ప్రారంభం

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: శ్రీశైలం మహాక్షేత్రంలో జరిగే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 20 నుంచి మార్చి 2వ తేదీ వరకూ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం నడకదారిన శ్రీశైలం వెళ్లే శివ భక్తులకు మార్గం మధ్యన పలు చోట్లా ఉచితంగా పలు రకాల మందులను ఏలూరి లక్ష్మిదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లీ ఫార్మా లిమిటెడ్, ఎస్సార్సీ ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఇస్కాన్ ధార్మిక సంస్థ ద్వారా అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ఈనెల 20వ తేది గురువారం ఉదయం 10 గంటలకు నల్లమల అడవిలోని దామర్లకుంట వద్ద ప్రారంభం కానుంది. భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా తెలిపారు.

ఘనంగా కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నాగులుప్పలపాడు ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డిల పుట్టినరోజు వేడుకను ఒంగోలులోని వారి నివాసంలో నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగులప్పలపాడు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ముళ్ళపొదలు తొలగింపు

కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సోమశేఖర్ అద్వర్యం లో బుధవారం నాడు కొండేపి నుం డి టంగుటూరు కి వెళ్లే దారిలో గురుకుల పాఠశాల సమీ పంలో ప్రమాదాలు నిరోధించుటలో భాగంగా రోడ్డు కి ఇరువైపులా ఉన్నటువంటి ముళ్ళపొదలను చెట్లను డోజ ర్ సహాయంతో తొలగించడం జరిగింది. ఈకార్యక్రమం లో సిఐతో పాటు ఏ యస్ ఐ అంకారావు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

ప్రతి రైతుకు యూనిక్ ఐడి తప్పనిసరి

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని కురిచేడు-2, పడమర వీరాయపాలెం రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమంను మండల వ్యవసాయాధికారి పి.మధు బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మండలంలోని రైతు సోదరులనుద్దేశించి మండల వ్యవసాయ అధికారి పి.మధు బాబు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి పలు విషయాలను వివరించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుంది. పొలము ఉన్న ప్రతి రైతు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రాయితీలు పొందాలంటే ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేపించుకోవాలన్నారు. 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) పూర్తి చేసుకున్న రైతులకు పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ, పంటల భీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, రాయితీ పై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మసేద్యంపై రాయితీ, పంట రుణాలు, పెట్టుబడి సాయం నమోదు విధానం రైతులకు తెలిపారు.భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్ /1బి అడంగల్) పూర్తి వివరములకు రైతు సేవా కేంద్రంలో ఉన్నటువంటి గ్రామ సహాయకులను సంప్రదించవలసిం దిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులకు సమగ్ర సస్యరక్షణపై అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పుల్లరిపాలెం, బచ్చులవారిపాలెం, ఊటుకూరు సుబ్బయ్యపాలెంలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం విజయవాడ నుంచి వచ్చినటువంటి సైంటిస్టులు, అధికారులచే రైతు క్షేత్ర పాఠశాల ఫార్మర్ ఫీల్డ్ స్కూల్ జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ రైతుల ప్రస్తుతం ఉన్నటువంటి పథకాలు గురించి వివరించారు. రైతులకి పిఎం కిసాన్ రైతు భరోసా రావాలంటే ఫార్మర్ రిజిస్టర్ తప్పనిసరి అని వివరించారు. రైతులందరూ మీ రైతు సేవా కేంద్రం నందు వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.వీరయ్య చౌదరి మాట్లాడుతూ వేరుశనగ రైతులకు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు పంట కాలంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలియచేశారు. ఈ కార్యక్రమం ప్రతి బుధవారం జరుగుతుందని అందరు రైతులు సద్విని యోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్, ఎస్.కె.వీరయ్య చౌదరి (ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్), డా.టి.ప్రేమ రంజిత (అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్) (పీపి), గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

తవుడులో ఎటువంటి కల్తీ లేదు: డిడి రమేష్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వేంపాడు వద్ద గల గోడౌన్‌లో ఉన్న తవుడులో ఎటువంటి కల్తీ లేదని జిల్లా పశు సంవర్ధక డిప్యూటీ డైరెక్టర్ ఎ.రమేష్ తెలిపారు. వేంపాడులోని గోడౌన్ వద్ద బుధవారం దర్శి ఎ.డి.ఎ పురోషోత్తమ రాజు తో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా డిడి రమేష్ మాట్లాడుతూ తవుడులో ఎటువంటి కల్తీ లేదన్నారు. ఈ నెల 10న ఆజ్ఞాత వ్యక్తి ఫిర్యాదు మేరకు విజిలెన్స్, లేబర్ డిపార్ట్మెంట్, తునికలు, కొలతలు శాఖ అధికారులు సంయుక్తంగా సోదలు నిర్వహించమని తెలిపారు. కొన్ని తవుడు శాంపిల్‌లను తీసుకొని విజయవాడలోని వి.ఆర్.బి ల్యాబ్‌కి పంపించినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన రిపోర్టులు మంగళవారం అందాయని, తవ్వుడులో ఎటువంటి కల్తీ లేదన్నారు. సీజ్ చేసిన సరుకును వి.ఆరో.ఓ దయానందం సమక్షంలో సరకు యజమాని రావూరి దుర్గా ప్రసాద్‌కు అందచేసినట్లు డిడి తెలిపారు. పశు సంవర్ధక శాఖ నుండి అనుమతి తీసుకొని వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చునని ఎ.డి.ఎ పురుషోత్తం రాజు తెలిపారు.

ఇమామ్,మౌజాన్లకు నిధులు విడుదలపై హర్షం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం మసీదుల్లో పనిచేసే ఇమామ్ లు,మౌజాన్ల వేతన బకాయిలు విడుదల చేయడంపై రాష్ట్రప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలువుతున్నట్లు మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు, కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు షేక్ బడేనాయబ్ రసూల్(చంద్రాపూర్,మహారాష్ట్ర)అన్నారు. ఈసందర్భంగా నాయబ్ రసూల్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలుచేస్తూ రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంపాటు పెండింగులో ఉన్న మసీదుల్లో ఇమామ్ లకు 10వేలు,మౌజాన్లకు 5వేల రూపాయల చొప్పున గౌరవవేతనం గతసంవత్సరం ఏప్రిల్ నెల నుండి ఈసంవత్సరం మార్చినెల వరకు మొత్తానికి 45కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమరంగానికి ప్రాధాన్యత ఇచ్చి అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి కృషిచేస్తూ అభివృద్ధి సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతున్నట్లు షేక్ బడేనాయబ్ రసూల్ అన్నారు.

ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగులపల్లె సచివాలయంలో బుధవారం ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా సచివా లయం పరిధిలోని పెదగోగులపల్లె, వెంగనగుంట పంచాయతీలకు చెందిన 0నుండి6 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు ఆధార్ నమోదు చేశారు. అదేవిధంగా బుధవారం నిర్వహించిన ఆధార్ క్యాంపులో చిన్నపిల్లల ఆధార్ నమోదు సహా పలువురికి చెందిన చిరునామా మార్పులు,పేర్లు తదితర సవరణలు చేసిన ట్లు మొత్తం 25మందికి ఆధార్ నమోదు సవరణలు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి వాణి తెలిపా రు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వాణి,ప్రజా ప్రతినిధులు, ఆధార్ నమోదు డిజిటల్ అసిస్టెంట్లు మమత, నరేష్ కుమార్,సచివాల యం,అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

సబ్జెక్టులపై భాషా నైపుణ్యత ఉత్సవాలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈనెల 18 నుండి 21 వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎస్ఏ ఆధ్వర్యంలో భాష నైపుణ్యత ఉత్సవాలు జరగనున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎన్‌వి సుధారాణి తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు తెలుగు బి.జ్యోతి, హిందీ ఏ.ఈశ్వరమ్మ, ఆంగ్లం బి.శ్రీనివాసరావు మొదటిరోజు విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కే.మాధురి, సురేష్, ఉమాదేవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుపై అవగాహన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని బోడె నాయక్ తండా గ్రామంలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది. రైతు విశిష్ఠ గుర్తింపు సంఖ్య అవగాహనా నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ పథకాలు రావాలంటే తప్పనిసరిగా రైతు విశిష్ట సంఖ్య ఉండాలన్నారు. రైతులందరు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాలలో మీ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ నెంబర్, చరవాణి నెంబర్ తీసుకొని గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద ఈ నెల 25వ తేది లోపు నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

రేపల్లెను స్వచ్ఛ రేపల్లె - గ్రీన్ రేపల్లెగా తీర్చిదిద్దుదాం

రేపల్లే, మేజర్‌న్యూస్: ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఒక్కొక్క మొక్కను నాటి, తద్వారా స్వచ్ఛ రేపల్లె, గ్రీన్ రేపల్లె గా తీర్చిదిద్దటానికి ముందుకు రావాలని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారిణి యన్. రామలక్ష్మి అన్నారు. రేపల్లె పట్టణంలోని ప్రధాన కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న వినాయకుడి గుడి ఎదురుగా ఎంతో కాలం నుండి ఉన్న చెత్త పాయింట్ ను క్లియర్ చేసి బుధవారం ఆ ప్రాంతంలో ఒక కుండీని ఏర్పాటు చేసి, ఆ కుండీలో పెద్ద మొక్కను ఆర్. డి. ఓ. రామలక్ష్మి నాటారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు, మాట్లాడుతూ, పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న చెత్త పాయింట్ లను శుభ్రం చేసి, ఈ విధంగా మొక్కలను నాటడం జరుగుతుందని, ప్రజలు చెత్తలను రోడ్ల మీద వేయకుండా, ఇంటింటికి వచ్చే మునిసిపల్ వర్కర్లకు ఇంటి నుండి వచ్చే చెత్తను అందించాలన్నారు . ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, శానిటేషన్ సెక్రటరీలు, ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

21న నాగరాజుకుంటలో ఉచిత వైద్య శిబిరం

కొనకనమిట్ల, మేజర్ న్యూస్: ఒంగోలు కిమ్స్ హాస్పిటల్స్ వారి సౌజన్యం లో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 21 శుక్రవారం మండలంలోని నాగరాజు కుంట గ్రామంలోని సచివాలయ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని కామసాని రామిరెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కిమ్స్ హాస్పిటల్స్ కంటి వైద్యులు బండి కిరణ్ జ్యోతి, సాధారణ వైద్య నిపుణులు డాక్టర్ రామాంజనేయులు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పొదిలి మండల పరిసర ప్రాంతాల నుండి ఉచితఅంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగు తుందని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని కొనకనమిట్ల, పొదిలి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కామసాని రామిరెడ్డి కోరారు.

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

పొదిలి, మేజర్‌న్యూస్: చత్రపతి శివాజీ జయంతి వేడుకలు బుధవారం స్థానిక మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర స్ఫూర్తి, న్యాయపరమైన పాలన, సహనం వంటి చత్రపతి శివాజీ లక్షణాలను నేటి తరం నాయకులు, యువకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన స్ఫూర్తిని అనుసరించి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని కోరారు. తొలుత చత్రపతి శివాజీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల బిజెపి అధ్య క్షులు రమణారెడ్డి, పట్టణ అధ్యక్షులు యుద్ధం మహేష్, ఎస్ శ్రీనివాసరెడ్డి, బ్రహ్మయ్య, సిహెచ్ శ్రీని వాసులు, ఎస్.నాగరాజారావు, కే.నవీన్,భార్గవ నాయుడు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాశివరాత్రి మహోత్సవాల గోడపత్రికలు ఆవిష్కరణ

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఈనెల 26న జరగనున్న శ్రీ పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాల గోడపత్రికలు గోడ పత్రికలు ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మండల రెవెన్యూ తాసిల్దార్ శ్రీనివాసరావు ఎంపిడిఓ రాజకుమార్ దేవస్థానం కార్యనిర్వహణాధికారిని రజితకుమారి ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి పాలంక ప్రసాద్‌శర్మ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అస్సాను పాలక మండల సభ్యులు దేవస్థానం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కూతురితో సహా తల్లి చెరువులోకి దూకి ఆత్మహత్య

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: తన కూతురు చిన్నారితో సహా తల్లి చెరువులో దూకి ఆత్మతో చేసుకున్న సంఘటన సంతనూతలపాడులో చోటుచేసకున్నది. స్థానిక అంకాలమ్మ దేవస్థానం సమీపన గల బాపట్ల వెంకటేష్ సతీమణి వెంకట సుజాత (30) తన తొమ్మిది నెలల పాపతో యశ్వజ్ఞను ఎత్తుకొని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నది. మంగళవారం సుజాత భర్త గొర్రెలను కాసుకునే నిమిత్తం వెళ్లిన తదుపరి సాయంత్రం వేళలలో తన పిల్లని ఎత్తుకొని ఇంటి నుండి బయటకు వెళ్ళినది. అనంతరం సుజాత భర్త వెంకటేష్, తండ్రి లక్ష్మయ్య, తమ్ముడు కలసి ఆమె ఆచూకీ నిమిత్తం సంతనూతలపాడు, తదితర గ్రామాల్లో వెతికారు. మంగళవారం రాత్రి దీనిపై వారు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తెలిపారు. సీసీ కెమెరాలు మంగళవారం సాయంత్రం సుజాత తన కుమార్తెను ఎత్తుకొని సంతనూతలపాడు పార్కు సమీపంలో వెళున్నట్టు తెలిసింది. తల్లి, పిల్ల ఆచూకు మంగళవారం తెలియ రాలేదు. బుధవారం ఉదయం సంతనూతలపాడు చెరువు కట్ట సమీపంలో బహిర్భూమికి వెళ్లిన స్థానికులు చెరువులో చిన్నారి పాప మృతదేహాన్ని గుర్తించారు. అనంతరం వారు సంతనూతలపాడు పోలీసులకు దీనిపై సమాచారం ఇచ్చారు. పోలీసులు స్థానికులు పెద్ద చెరువు ప్రాంతానికి తరలివచ్చారు. మొదట పడవ ద్వారా చిన్నారి పాప మృతదేహాన్ని,

మరికొన్ని గంటల్లో తల్లి సుజాత మృతదేహాన్ని బయటికి తీశారు. మృతి చెందిన సుజాత తండ్రి ఏటి. లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు కేసు నమోదు చేశారు. మృతురాలు భర్త వెంకటేష్, తండ్రి ఏటి లక్ష్మయ్య పోలీసులకు తెలిపిన కథనం మేరకు సుజాత మానసిక ఆరోగ్య పరిస్థితి గత రెండు మూడు నెలల నుండి బాగాలేదని తెలిపారు. సంతనూతలపాడు తహసిల్దార్ వేమూరి ఆదిలక్ష్మి, వీఆర్వో వెంకటస్వామిలు మృతదేహా లకు పంచనామా తదుపరి ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ కు పోలీసులు తరలించారు. సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

అపార్టుమెంట్ నూతన నిర్మాణంలో అపశ్రుతి

అన్నదమ్ములు ఇరువురికి విద్యుత్ షాక్ – ఒకరి పరిస్థితి విషమం

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన విద్యుత్ శాఖ అధికారులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిలో నూతనంగా నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్లో అపశృతి. రాడ్ బెండింగ్ పనులు చేస్తున్న అన్నదమ్ముల ఇరువురికి కరెంట్ షాక్ తగిలింది. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించినట్లు సమాచారం. మున్సిపల్ కార్యాలయం, అన్నా క్యాంటీన్ ఎదురుగా నూతన నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్ 2వ అంతస్తులో రాడ్ బెండింగ్ పనులు చేస్తున్నారు. బుధవారం ఉదయం రాడ్ బిల్డింగ్ పనులను చేస్తుండగా రిజిస్టర్ ఆఫీస్ ఎదురు నుంచి ఇనుపు రాడ్లను లాగుతుండగా అక్కడ ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్లకు ఇనుప సువ్వలు తగలడంతో చేస్తున్న అన్నదమ్ముల ఇరువురికి విద్యుత్ షాక్ తగిలింది. వీరు దర్శి పట్టణంలోని క్రిస్టియన్పాలెం కు చెందిన అన్నదమ్ములు గంగాటి కోటేశ్వరరావు, నరేష్ లు. వెంటనే కరెంట్ షాక్ తగిలి ఇరువురు అన్నదమ్ములను 108 వాహనంలో చీమకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, ఒంగోలు వెళ్లాలని డాక్టర్లు తెలిపారు. ఒంగోలు నుండి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించినట్లు సమాచారం.

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన విద్యుత్ శాఖ అధికారులు

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నూతన నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్లో రాడ్ బెండింగ్ పనులు చేస్తున్న ఇరువురికి విద్యుత్ షాక్ తగిలిందని, 11 కెవి వైర్ కట్ కావడంతో సంఘటన స్థలాన్ని చీమకుర్తి విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ మోహన్‌రావు, విద్యుత్ శాఖ ఇంజనీర్ శ్రీనివాసరావు పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో జనసంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

యానాదులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: బక్కిరెడ్డిపాలెం యానాధులు పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చెవించి న్యాయం చేయాలనీ, యానాధులు పై అగ్రకులస్తులు పెట్టిన అక్రమ కేసు ఎత్తి వేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మండల డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అణగారిన కులాల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు, పాటిబండ్ల గంగయ్య, జాతుల కవి పిన్నిక శ్రీనివాసరావు, మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి నాయకులు చింతలపాలెం యలమంద బాబు, బహుజన నాయకులు ఇస్త్రార్ల శంకర్ బహుజన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి రవి,మాల మహా సభ నియోజకవర్గం నాయకులు వేమా బాల కోటేశ్వరరావు, వేమా చిన్నకోటేశ్వరరావు, గిరిజన సంఘం శీలం ఆదినారాయణ గుత్తి రవి, కాకుమాను శ్రీనివాసరావు,గిరిజన నాయకులు కోమరిగిరి నారాయణ,చలం చర్ల అంజయ్య, బాపట్ల యంగయ్య, తోకల కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ కార్యాలయంలో ఆదివారం కూడా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు

పొదిలి, మేజర్‌న్యూస్:2024-25 ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీ నుండి ముగుస్తున్న నేపథ్యంలో మార్చి నెల ఇంటి పన్ను వడ్డీ నుండి మినహాయింపు పొందేందుకు సెలవు దినమైన ఆదివారం కూడా నగర పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని నగర పంచాయతీ కమిషనర్ పి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఇంటి , ఖాళీ స్థల , వాటర్ పన్నులు చెల్లించాల్సిన వారు చెల్లించి నగర పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. నగర పంచాయతీ పరిధిలో అనధికారికంగా ఉన్న కుళాయి కనెక్షన్ లను సిబ్బంది ఇంటింటికి తిరిగి పరిశీలించి ఆన్లైన్ కానీ కనెక్షన్లను తొలగించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి నగర పంచాయతీ నందు తగిన రుసుము చెల్లించి రసీదు పొంది రెగ్యులర్ చేసుకోవాలని ఆయన కోరారు. అందుకు విరుద్ధంగా వ్యవహరించిన వారి నీటి కుళాయిలను ఎటువంటి నోటీసులు లేకుండా తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. నగర పంచాయతీ పరిధిలో నీటి సరఫరా నిర్వహణ భారంగా ఉన్నందున ప్రజలు గమనించి సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కమిషనర్ కోరారు.

వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా కె.వి.రమణారెడ్డి నియామకం

పొదిలి,మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కె.వి రమణారెడ్డి నియమితులయ్యారు. ఆది నుండి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన కె.వి.రమణ రెడ్డికి రాష్ట్ర కార్యదర్శి పదవి ఇవ్వడం పట్ల వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కె.వి రమణారెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శి పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు. అందుకు సహకరించిన మాజీ తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వై వి సుబ్బారెడ్డి, వైకాపా జిల్లా పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జడ్పీ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైకాపా జిల్లా ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వైకాపా మార్కాపురం, గిద్దలూరు ఇన్చార్జులు అన్నా వెంకట రాంబాబు, కేపీ నాగార్జున రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఒగ్గు వెంకటరామయ్యకు శివాలయం ఛైర్మన్ పదవి

పొదిలి, మేజర్‌న్యూస్: ప్రముఖ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఒగ్గు వెంకట రామయ్యకు శివాలయం ఛైర్మన్ పదవి వరించింది. దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ పార్వతీ సమేత నిర్మామేశ్వర స్వామి ఛైర్మన్ పదవి కోసం పలువురు ప్రయత్నించినప్పటికీ చివరకు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆర్యవైశ్య సంఘం నాయకులు ఒగ్గు వెంకట రామయ్యకు ఖరారు చేశారు. శివాలయం ఛైర్మన్ పదవి ఒగ్గు వెంకట రామయ్యకు రావడం పట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఒగ్గు వెంకటరామయ్య మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో శివాలయం ఛైర్మన్ పదవి ఇచ్చిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మండల ,పట్టణ టిడిపి నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

చత్రపతి శివాజీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పివి కృష్ణారావు

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: శివాజీ నగర్ రెండవ లైన్ లో బిజెపి మార్కాపురం జనరల్ సెక్రెటరీ సతీష్ ఆధ్వర్యంలో జరిగినటువంటి శివాజీ జన్మదిన వేడుకలలో మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి పీవీకృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన పేర్లలో చత్రపతి శివాజీ మహారాజ్ పేరుకు ఎంతో ప్రత్యేకత ఉందని మరాఠాల స్వరాజ్యం కోసం హిందూ ధర్మం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన గొప్ప ఏనుగు శివాజీ మహారాదని నేడు ఆ మహనీయుడి 395 వ జయంతిలో పాల్గొనడం మనందరికీ అదృష్టమని ముందు ముందు జరగబోవు శివాజీ కార్యక్రమాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా ప్రభుత్వాలే జరిపించాలని కోరుతున్నాము అని పివి కృష్ణారావు కోరారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని గెలిపించండి

రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి, గొట్టిపాటి

రేపల్లే, మేజర్‌న్యూస్: కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటుపై 1 అంకె వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కోరారు. రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు అనగాని శివప్రసాద్ అధ్యక్షతన బుధవారం స్థానిక వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాలులో పట్టభద్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ త్వరలో పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో తమ పెట్టుబడుల ద్వారా పరిశ్రమలు నెల కొల్పనున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తక్కువ కాలంలోనే రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేసిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు, తప్పులను విధ్వంసం నుంచి పూర్తిగా గ్రహించడానికి నాలుగు నెలలు పట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సంబంధాలను కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజవర్గంలో జనసేన, బిజెపి, టిడిపి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ కోఆర్డినేటర్లు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు, 30 ఓటర్లకు ఒకరు చొప్పున నియమితులై గ్రాడ్యుయేట్ ఓటరు ఇంటికి వెళ్లి కూటమి అభ్యర్థికి ఓటు వేసే విధంగా కార్యాచరణ తయారు చేసుకోవాలని సూచించారు. విద్యుత్తు మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న విద్యావంతుడు, ఎన్ఆర్ఐ విద్యాసంస్థల అధినేత మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాశనం చేసిన పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతిని గాడిలో పెట్టి పనులు ప్రారంభింపచేశామని వీటన్నిటి కోసం 75 సంవత్సరాల వయసులో 25 సంవత్సరాల కుర్రాడిగా పనిచేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు తమకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, జీవి నాగేశ్వరరావు, కనగాల మధుసూధన ప్రసాద్, కృష్ణా, పశ్చిమ డెల్టా ప్రాజెక్టు నీటి సంఘం చైర్మన్ పంతాని మురళీధర్‌రావు, జడ్పిటిసి నర్రా సుబ్బయ్య, మల్లాది రామకృష్ణ, తాతా ఏడుకొండలు, కొలసాని రాము, జనసేన నాయకులు మత్తి భాస్కరరావు, మేక శివరామకృష్ణ, వై.ధర్మతేజ, దేవగిరి రవిశంకర్, వెనిగళ్ళ శివసుబ్రహ్మణ్యం, యు.సాంబశివ రావు, రేపల్లె సురేష్, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి డి.జయప్రద, వై.శ్రీలక్ష్మి, నాగశ్రీ లక్ష్మి, నరసమ్మ, గౌరీ రామకుమారి, ఎం.రాణి, పట్టణ, మండల అధ్యక్షులు గోగినేని పట్టాభి రామారావు, రేపల్లె రామాంజనేయులు, పట్టణ బిజెపి అధ్యక్షులు వాక శివరాంప్రసాద్, జనసేన పట్టణ అధ్యక్షులు రాచంశెట్టి మహేష్ పాల్గొన్నారు.

దళిత, రైతు ద్రోహి జగన్‌రెడ్డి

మీడియాతో రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, డాక్టర్ డోలశ్రీబాలవీరాంజనేయస్వామి

ఒంగోలు, మేజర్‌న్యూస్: దళిత, రైతు ద్రోహి జగన్మోహన్‌రెడ్డి అని రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భవనరుల శాఖామంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం ఒంగోలు వచ్చిన ఆయన నగరంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డా. డోల శ్రీబాలవీరాంజనేయ స్వామితో కలిసి మాట్లాడారు. ఐదేళ్ళ వైసిపి పాలనలో ప్రజలు నరకం చూశారన్నారు. ఆ నరకాన్ని భరించలేక రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారనన్నారు. జగన్‌రెడ్డికి బుద్ధి వచ్చేలా 11 సీట్లకే పరిమితం చేశారు. కాని అధికారం కోల్పోయినా జగన్‌లో అహం దగ్గలేదని మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో అన్నదాలనలు ఎన్నో అవస్తలు పడ్డారు. వేల సంఖ్యలో రైతులు, కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు మాత్రం అన్నదాతల వద్దకు వెళ్లి జగన్ ముసలి కన్నీరు కార్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా కూడా గుంటూరు మిర్చీ యార్డ్ వద్దకు వచ్చి జగన్ హంగామా సృష్టించారన్నారు. జగన్ ఆడే డ్రామాలను ప్రజలు నమ్మే పరిస్దితుల్లో లేరన్నారు. జైలుల్లో ఉన్న ముద్దాయి వల్లభనేని వంశీ పరామర్శకు వెళ్లి నోటికి ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. రాజకీయ భిక్ష పెట్టిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేసిన కేసులో అన్ని ఆధారాలతోనే వంశీని అరెస్ట్ చేసిన సంగతి గుర్తు పెట్టుకోవాలన్నారు. చట్టం ముందు అందరూ సమానులే. రెడ్ బుక్‌ను తలుచుకుంటే వైసిపి నేతలకు నిద్ర కూడా పట్టడం లేదు. గత ఐదేళ్ళల్లో చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇష్టానుసారంగా వ్యవహరించిన ప్రతీ ఒక్కరిని చట్టం ముందు దోషులుగా నిలబెడతామన్నారు. మద్యం స్కాంపై సిఐడి విచారణ జరుగుతుంది. త్వరలోనే అసలు దొంగలు బయటకు వస్తారని తెలిపారు. మద్యం పాలసీలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టగానే ఫైళ్ళు దగ్ధం అవ్వడం వెనుక ఎవ్వరు ఉన్నారో రాష్ట్ర ప్రజలందరికి తెలుసు అన్నారు. త్వరలోనే అందరి లెక్కలు తేలుస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా. డోలశ్రీబాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ దళిత, రైతు ద్రోహి జగన్ రెడ్డి అని మండిపడ్డారు. జగన్ చేసిన ఐదేళ్ల పాపాలకు కూటమి ప్రభుత్వం ప్రాయశ్చిత్తం అనుభవిస్తున్నారని ఎద్దేవా చేశారు. రైతులను నట్టేట ముంచిన జగన్ నేడు అన్నదాతల వద్దకు వెళ్లి ముసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉంది. ఎన్ని డ్రామాలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. జగన్ భాష మార్చుకోవాలి, ప్రజలు తిరస్కరించినా తన వైఖరి మార్చుకోవడం లేదన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి గుంటూరు మిర్చీ యార్డ్‌కి వెళ్లి జగన్ హంగామా సృష్టించారు. కోడ్‌ను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరారు. ఎన్ని డ్రామాలు, నాటకాలు ఆడినా రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి లేదని మంత్రి స్వామి సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కందుల నారాయణరెడ్డి, బీఎన్ విజయకుమార్, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మిలు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటా

ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

మద్రిపూడి, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి నియోజకవర్గ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దామచర్ల కుటుంబంపై నియోజకవర్గ ప్రజలు చూపుతున్న ప్రేమ ఆప్యాయతలకు తాను ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తన దృష్టికి తీసుకుని వస్తే సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఏ ఒక్కరూ అధైర్య పడాల్సిన పనిలేదని తాను, మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి అందరికీ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. లక్ష్మీనరసింహ స్వామి ఘాట్ రోడ్డు నిర్మించేందుకు ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చి తారు రోడ్డు నిర్మాణ పనులు పూర్తికావస్తున్నాయని తెలిపారు. అలాగే కొండపైన స్వామివారి పాదాల చెంత 50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి అయ్యాయన్నారు. తొలుత స్థానిక బస్టాండ్ సెంటర్లోని స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మాజీ మంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు దామచర్ల సత్య మండల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చేరెడ్డి నరసారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు తుళ్లూరి నరసింహారావు ,మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంటు హనుమారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ, మద్రిపూడి నీటి సంఘం అధ్యక్షులు సారెడ్డి నరసింహారెడ్డి, టిడిపి నాయకులు చేరెడ్డి పెద నర్సారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురజాల పోలయ్య టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్లో మార్పులు చేయాలి: వామపక్షాలు ధ్వజం

ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దివాళా కోరు బడ్జెట్ అని, బడ్జెట్లో మార్పులు చేయకపోతే దేశంలోని అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మరింత దిగజారిపోతాయని వామపక్ష పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం ఎదుట వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా బుధవారం నిరసన చేపట్టారు. నిరసన కార్యక్రమానికి సిపిఐ ఒంగోలు నగర సహాయ కార్యదర్శి, సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు, చీకటి శ్రీనివాసరావులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశంలో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయిందన్నారు. అందుకు అనుగుణంగా ప్రజల కొనుగోలు శక్తిని పెంచే దిశగా బడ్జెట్లో కేటాయింపులు ఉండకపోగా, వాటిని మరింత దరిద్రంలోకి నెట్టే దిశగా కేటాయింపులు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే కార్మికులను మరింత బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను రంగం సిద్ధం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా నాయకులు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ వామపక్ష పార్టీలు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ నిర్వీర్యం చేసే దిశగా బడ్జెట్‌లో కేటాయింపులు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకానికి విధులు కేటాయింపు పెంచి, పని దినాలు పెంచి, రోజువారి కూలీ కూడా పెంచాలని, పట్టణ పేదలకు పథకాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించడం ద్వారా మాత్రమే లాభాల బాటలో పయనిస్తుందన్నారు. సిపిఐ ఎంఎల్ నాయకులు ఎంఎస్ సాయి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.వెంకట్రావు, సిపిఎం జిల్లా నాయకులు కంకణాల ఆంజనేయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.వీరారెడ్డి, ఎం.విజయ, ప్రభాకర్, ముత్తన అంజయ్య, ఆర్.లక్ష్మి, సిపిఎం నాయకులు కాలం సుబ్బారావు, బి.బాలకోటయ్య, రమేష్, కంకణాల రమాదేవి, బి.రఘురాం, సిపిఐ ఎంఎల్ నాయకులు పరిటాల కోటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పద్మ, రాజశేఖర్ వామపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణ మనందరి బాధ్యత

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాజ్యాంగ వ్యవస్థలో ఉన్న అన్ని చట్టాలను సమర్థవంతంగా అమలు చేసి బాలల సంరక్షణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి సూచించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో బాలల సంరక్షణకు సంబంధించిన వివిధ కార్యక్రమాల పురోగతిపై మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల మానసిక శారీరక ఎదుగుదలతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణతో పని చేస్తున్నట్లు తెలిపారు. బాలల సంరక్షణ లక్ష్యంగా అనేక వ్యవస్థలు పనిచేస్తున్నాయని చెప్పారు. జిల్లాలో అన్ని వ్యవస్థలు కూడా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల అపహరణ, బాలికలపై అత్యాచారాలు వంటి అమానవీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పిల్లల సంరక్షణ చట్టాన్ని 2000లో అమలులోకి తీసుకొచ్చారని, క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎస్సీ సంక్షేమ అధికారి లక్ష్మణ్ నాయక్ నరసింహస్వామి, ఎస్టీ, బీసీ సంక్షేమ అధికారి అంజలి, డిసేబుల్ వెల్ఫేర్ అర్చన, డిస్టిక్ ప్రొబేషన్ ఆఫీసర్ బాల ప్రభాకర్, సీఐ సుధాకర్‌రావు, వసతి గృహ అధికారులు పాల్గొన్నారు.

Review Meeting with CCI Incharges, RIP, DPO, DCPU, CWC, OSC, CDPO'S, PD, WD&CW On Child Issues and Child
by
Smt.B.PADMAVATHI
Hon'ble Member of APSCPCR
on19 February 2025

ఆలపాటి గెలుపు కోసం విస్తృత ప్రచారం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం రేపల్లె పట్టణంలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టభద్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న బాపట్ల జిల్లా ఇంచార్జి మంత్రి,రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారథి,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, బాడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు.ఈ సందర్భంగా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అభ్యర్థించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో కూటమి ప్రభుత్వం బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదట(1)ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసినదిగా గ్రాడ్యుయేట్ ఓటర్లను డోర్ టు డోర్ తిరిగి ఓటర్లను అభ్యర్థిన్నా రు.ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఓమలుపు వారు విద్యాలయాలు స్థాపించి ఎందరికో విద్యాభ్యాసం చేసినటువంటి ఘనత వారికి ఉన్నది,అలాంటి వ్యక్తిని గెలిపించుకుంటే విద్యావంతులకు ఎంతో ఉపయోగకరం అభివృద్ధిలో తోడ్పాటు అని ప్రతి ఒక్క ఓటర్ ని అభ్యర్థించడమైనదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ యంపిపి యడ్ల జయశీలరావు, కొలుసు పోతురాజు,కంభం సుధీర్, బలిజేపల్లి అర్జున రావు,డొక్కు శ్రీనివాసరావులు,ఆదిన బసవపున్నయ్య, తెలుగుదేశం,జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో 5 నుంచి 9 తరగతుల ప్రవేశాలకు దరఖాస్తులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలోని మహాత్మా జ్యోతిరావ్ పూలే గురుకుల పాఠశాలలో 5వ తరగతికి ప్రవేశము, బ్యాక్ లాగ్ అడ్మిషన్లు 6, 7, 8, 9వ తరగతుల ప్రవేశమునకు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను తేది 15-2-2025 నుండి15-3-2025 వరకు ఆన్‌లైన్ ష్ట్ ం://ఎయజూఖజూఎఊతీవఅం.ఖజూఊటంం.అఅ ద్వారా సమర్పించాలన్నారు. ఈ గురుకుల పాఠశాలలు ప్రకాశం జిల్లాలో టంగుటూరు (బాలికలు), ఎర్రగొండ పాలెం (బాలురు), కనిగిరి (బాలికలు), మార్కాపురం (బాలికలు), టంగుటూరు (బాలురు) పాఠశాలలు ఉన్నాయని మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాల ప్రకాశం జిల్లా కన్వీనర్ పేముల ప్రవంతి తెలిపారు.

ఎస్సీ కాలనీలో పడకేసిన పారిశుద్ధ్యం

కొండేపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన కొండపి మండలంలోని గుర్రపడియ గ్రామంలో అపరిశుభ్రతకు నిలయాలుగా మారాయి. మరిముఖ్యంగా ఎస్సీకాలనిలో పారిశుద్ధ్యం లోపించి అనేక వ్యాధులు ప్రభలుతున్న పట్టించుకోనే నాదుడులేరని కాలనీవాసులు అంటున్నారు కాలనీలో సైడు కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో నివాస గృహాల నుంచి వచ్చేటువంటి మురుగునీరు రోడ్లపైకి పారి దుర్గంధం వెదజల్లుతుంది. నివాస గృహాల మధ్య మురుగునీరు నిలిచి దోమలకు ఆవాసాలుగా మారాయి కొన్నిచోట్ల ఉన్న సైడు కాలువలలో మురుగునీరు బయటకు వెళ్లే వీలులేక అక్కడే నిలిచి మక్కుపుటాలు అదిరేలా దుర్గంధం వెదజల్లుతుంది. పారిశుద్ధ్యంపై ప్రభుత్వం ఎంతో ప్ర తిష్టాత్మకంగా చర్యలు తీసుకోవాలని అదికారులకు సూచలను ఇచ్చినప్పటికి గ్రామాలలోని కాలనీల వైపు కన్నెత్తి అయిన చూడకపోవడంతో కాలనీ ప్రజలకు పెనుశాపంగా మారింది నెలలో మూడవ శనివారం గ్రామాలలో తప్పని సరిగా పారిశుద్ధ్య పనులు చేపట్టాల్సి ఉండగా పంచాయితీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరించి పారిశుద్ధ్య పనులు చేపట్టలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అదే విదంగా నివాస గృహాల మధ్య పిచ్చిమొక్కలు వృద్ధి చెంది విష జంతువులకు నిలయాలుగా మారి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి గ్రామంలో ఏదో ఒక ప్రమాదం జరిగితే తప్ప పంచాయితీ వారు పట్టించుకోరని ఆగ్రామ ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. గుర్రపడియ గ్రామంలో ఎటుచూసిన మురుగునీరు కాలనీని చుట్టిముట్టింది. ఏ వీదిచూసిన ఏ రోడ్డు వెంబడి వెళ్లిన నివాస గృహాల నుంచి వచ్చే మురుగునీటితో దర్శనమిస్తున్నాయి. ఆయా ప్రాంత నివాసాల ప్రజలు నడవడానికి కూడా వీలులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయితీ వారు కనీసం బ్లీచింగ్ చల్లిన దాఖలాలు కూడా కనిపించడం లేదు ఇకనైనా సంబందిత అధికార చర్యలు తీసుకొని తక్షణమే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

22న డిఈఓ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయండి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలోని ఉపాధ్యాయుల దీర్ఘకాలిక, వ్యక్తిగత,సామూహిక సమస్యల పరిష్కారం కొరకు ఎ.పి.టి.ఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో 22న శనివారం ఒంగోలు డి.ఈ.ఓ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు వాకా జనార్దన్ రెడ్డి కోరారు. ఎ.పి.టి.ఎఫ్ ధర్నాకు కార్యకర్తల సమీకరణలో భాగంగా ముండ్లమూరులో బుధవారం ఏపీటిఎఫ్ ముండ్ల మూరు సబ్ కమిటీ సమావేశం మండల శాఖ అధ్యక్షులు టి.శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథులుగా జిల్లా ఏపీటిఎఫ్ అధ్యక్షులు వాకా జనార్దన్ రెడ్డి హాజరైనారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఉపాధ్యాయుల వ్యక్తిగత, సామూహిక సమస్యలు పరిష్కారం కొరకు జిల్లా విద్యాశాఖ అధికారికి గత మూడు నెలలుగా రెండుసార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగినది. కానీ డి.ఈ.ఓ కార్యాలయం సిబ్బంది సాచివేత ధోరణినీ అవలంభిస్తూ, కాలయాపన చేస్తున్నారు తప్ప ఒక్క సమస్యను కూడా పరిష్కారం చేయలేదు. ముఖ్యముగా ఉపాధ్యాయులకు సంబంధించి సర్వీస్ రెగ్యులై జేషన్ ,ప్రొఫెషన్ డిక్లరేషన్, 2008 తెలుగు పండిట్ల సీనియార్టీ జాబితా, 1998, 2002, 2014 ఎస్.జి.టి సీనియర్ జాబితాలు, ప్రమోషన్ కొరకు అన్ని క్యాడర్ల సీనియారిటీ జాబితాలు ఇవ్వమని కోరి ఉన్నాము. అదేవిధంగా ఉపాధ్యాయుల వ్యక్తిగత సమస్యలు కూడా పరిష్కారం చేయమని కోరియున్నాము. నేటి వరకు ఒక్క సమస్య కూడా పరిష్కారం కాకపోవటం వలన ఈ నెల 22వ తేదీ శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఉదయం 10గం.లకు ఏపీటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేయాలని తీర్మానించారు. జిల్లాలోని పెద్ద ఎత్తున ఏపీటిఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొని ధర్నాను జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము. అప్పటికి ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కాని పక్షంలో నిరవధిక ధర్నాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి జి.ఎలీషా, జిల్లా ఉపాధ్యక్షులు లేవీ ప్రసాదు, జిల్లా ఆడిది కమిటీ మెంబర్ సిహెచ్ పద్మావతి, కే.శ్రీనివాసరావు, ఆరే.శ్రీనివాసరావు, రుద్రయ్య, కృష్ణ నాయకుడు దార్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కెఎస్.లక్ష్మణరావు గెలుపు కోసం ప్రజాసంఘాల ప్రచారం

రేపల్లే, మేజర్‌న్యూస్: హక్కులు కాపాడుకోవాలంటే శాసనమండలి ప్రాధాన్యత నేపథ్యంలో పట్టభద్రులు అంతా పిడిఎఫ్ కు అండగా ఉండాలని ఐద్వా రాష్ట్రకార్యదర్శి డి.రమాదేవి కోరారు. పట్టణంలో బుధవారం ప్రజాసంఘాలు పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు నీ గెలిపించాలని నిర్వహించిన ప్రచారంలో భాగంగా కోర్టు వద్ద న్యాయవాదులను, వివిధసంస్థల్లో పనిచేసే పట్టభద్రులును కలిసి ప్రచారం చేయడంతో పాటు వివిధ సామాజిక, అభ్యుదయ, ప్రముఖులను కలిసి మద్దతు కోరడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ శాసనమండలిలో పట్టభద్రుల, ఉపాధ్యాయుల కోసం కేటాయించిన స్థానాల్లో వారికి ప్రాతినిధ్యం ఇవ్వటం ద్వారానే ప్రజల హక్కులు కాపాడబడతాయని అన్నారు. దేశవ్యాప్తంగా వస్తున్నటువంటి ఆర్థిక రాజకీయ సామాజిక మార్పుల్లో భాగంగా రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రభుత్వ విధానాల మీద చట్టసభల్లో గట్టిగా మాట్లాడలేనటువంటి పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ఇటువంటి తరుణంలో శాసనమండలిలో ప్రజల వాణి వినిపించే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు,ఈ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మోపిదేవి శ్రీనివాసరావు,జై భీమ్ పార్టీ ఇంచార్జ్ రమేష్ రాంజీ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన.గోపాలరావు సామాజిక, అభ్యుదయ సంఘాల నాయకులు దారం.సాంబశివరావు,మునిపల్లి. సుబ్బయ్య, కొన.శ్రీను తదితరులను కలిసి పిడిఎఫ్ అభ్యర్థులను బలపరచాలని మద్దతు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాలు నాయకులు సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్,ఎస్ఎఫ్ఐ నాయకులు వై. నవీన్, పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ వై. కిషోర్,డివైఎఫ్ఐ,సిఐటియు నాయకులు బిఎల్ కే.ప్రసాద్,కేవెంకట్,కే.ఆశీర్వాదం,కే. రమేష్,డి.ఆగస్టిన్,కేవీ.లక్ష్మణరావు, డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఫార్మర్ రిజిస్ట్రేషన్ పరిశీలన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రైతులందరూ ఈనెల 24వ తేది లోపు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని పెదరాజుపాలెం, కోవిలంపాడు రైతు సేవా కేంద్రాల్లో రైతుల విశిష్ట గుర్తింపు నమోదు కార్యక్రమం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా రైతుసేవాకేంద్రాల పరిధిలో రైతులతో మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించు వ్యవసాయ సంక్షేమ పథకాలకు గుర్తింపు సంఖ్య అవసరమని ఫార్మర్ రిజిస్ట్రేషన్ వలన సులభతరంగా పారదర్శకంగా వ్యవసాయ పథకాలు అందించడానికి వీలవుతుందన్నారు. మండలంలోని రైతులందరూ ఆయా రైతుసేవాకేంద్రాల్లో వ్యవసాయ సిబ్బంది దగ్గర ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఈనెల 24వ తేదీ తుదిగడువు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సంపత్ కుమార్, ఎఇఓ పి.శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది హరీష్, అఖిల్, రైతులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఈఓపిఆర్‌డికు అభినందనలు

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: అమృతలూరు మండల ఈ ఓ పి ఆర్ డి గా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టిన మాకినేని రవిశంకర్ ను ఎంపీపీ రాపర్ల నరేంద్ర కుమార్,ఎంపీడీవో బి.మారుతి శేషమాంబ,పంచాయతీ కార్యదర్శులు,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు అభినందించారు . గతంలో ఈవోపీఆర్డి ఇంచార్జ్ డిఎల్పివిగా నిర్వహించిన నరసింహారావు ఆకస్మిక మృతి చెందడంతో నిజాంపట్నం ఈవో పి ఆర్ డి విధులు నిర్వహిస్తున్న రవిశంకర్ కు అమృతలూరు మండలం ఈఓ పి ఆర్ డి గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించిన ఆయన మండలంలో ని పంచాయతీ లలో ప్రజల సమస్యల పరిహారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో హిందీ బాగా దినోత్సవంపాఠశాలలో జరుగుతున్న భాషా దినోత్సవంలో భాగంగా బుధవారం వేటపాలెం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హిందీ మరియు సాంస్కృత భాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు కే.హిమజ కుమారి, హిందీ ఉపాధ్యాయురాలు వి.ఝాన్సీ లక్ష్మి, ఏ.వ్యాసశ్రీ, డి.హిత వచన, సంస్కృత ఉపాధ్యాయులు బి.వి. శివశాస్త్రి, ఉపా ధ్యాయుని ఉపాధ్యాయులు విద్యా ర్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు పద్యా ల పోటీ, రీడింగు సింగింగ్ కాంపిటీషన్స్, స్టోరీ టెల్లింగ్ వ్యాసరచన వాక్తృత్వ పోటీలు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.

రహదారిపై వాహనాల తనిఖీ

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్ : వాహనదారులు తమ వాహానాలకు సంబంధించిన పత్రాలన్నీ కలిగి ఉండాలని చందోలు ఎస్ఐ ఆర్.స్వామి శ్రీనివాస్ సూచించారు.బుధవారం రెడ్డిపాలెం హైవే నందు వాహనాల తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహానాలను నడపాలని చెప్పారు.

శ్రీ చైతన్య పాఠశాలలో పాద పూజోత్సవం

దర్శి, మేజర్‌న్యూస్: పొదిలి రోడ్డు యందు ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థుల చేత తమ తల్లిదండ్రులకు పాదపూజోత్సవ కార్యక్రమం ఎంతో వైభవంగా మంగళవారం నిర్వహించారు. నేటి విద్యార్థులకు కుటుంబ విలువల గురించి, తల్లిదండ్రుల గొప్పదనాన్ని గురించి ప్రిన్సిపాల్ ఉదయ శ్రీ తెలియజేశారు. భూదేవి అంత ఓర్పు, సహనం అమ్మది అయితే, ఆకాశం అంత ఔన్నత్యం నాన్నది అని, మనం గెలిచినప్పుడు ఆనందంగా పదిమందికి చెప్పుకుని, ఓడినప్పుడు మన భుజం తట్టి ధైర్యాన్నిచ్చే వ్యక్తులు తల్లిదండ్రులు మాత్రమే అని విద్యార్థులకు అనేక విషయాలను తెలియజేస్తూ, అన్ని రకాల పుణ్య నదుల జలము కంటే, తల్లిదండ్రుల పాదాలు కడిగిన జలము వాటి అన్నింటి కంటే చాలా గొప్పదని విద్యార్థులకు పాదాపూజ గొప్పదనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధు లుగా ఏజియమ్ అంజయ్య, ఆర్ఐ అనిల్, ప్రిన్సిపాల్ ఉదయ శ్రీ, వైస్ ప్రిన్సిపాల్ ఖాదర్ బాషా, కో ఆర్డినేటర్ వీరాంజనేయులు, డీన్ రామచంద్ర, సి బ్యాచ్ ఇంచార్జ్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలిద్దాం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో క్షయ వ్యాధి గురించి అవగాహన సదస్సును చీమకుర్తి టిబి యూనిట్ ల్యాబ్ సూపర్‌వైజర్ బత్తుల ఉమారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నెల 17 నుంచి 24వ తేది వరకు జరుగుతున్న క్షయ వ్యాధి నివారణ వారోత్సవాల్లో భాగంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం రావడం, బరుతు తగ్గటం, ఆకలి మందగించడం, దగ్గితే రక్తం, కళ్లె పడడం గురించి వివరించారు. రూ.3వేలు విలువైన క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను చీమకుర్తి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేస్తున్నారన్నారు. వ్యాధి నిర్ధారణ తరువాత రోగికి 6 నెలలు పాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. క్రమం తప్పకుండా మందులతో పాటు పౌష్టికాహారం తీసుకోవడంతో వ్యాధి నయమవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి టిబి యూని ట్ సీనియర్ టిబి ల్యాబ్ సూపర్‌వైజర్ బత్తుల ఉమా రాణి, యుపిహెచ్‌సి రామ్‌నగర్ వైద్యాధికారి డా.ఎస్‌కె సల్మా, ఎఎన్‌యం లక్ష్మి, ఆశా కార్యకర్త జి.కుమారి, ప్రభుత్వ పాఠశాల హెచ్‌యం సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రెవెన్యూ భూములపై తహశీల్దార్ విచారణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ తుమ్మకుంట గ్రామరెవెన్యూ పరిధిలో గతంలో సాగర్ సిమెంట్ వారికి గ్రామస్థులు విక్రయిం చిన సుమారు 47ఎకరాల భూమికి సంభందించి బుధ వారం తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి తుమ్మకుంట గ్రామ ంలో గ్రామస్థుల నుండి వివరాలు అడిగి తెలుసు కు న్నారు. ఈ సందర్భంగా సాగర్ సిమెంట్ సంస్థకు గతంలో సుమారు 47ఎకరాల భూమిని పట్టాదారు రైతులు విక్ర యించి రిజిస్టర్ చేశారని కొందరు నాయకు లు రెవెన్యూ అధికారులు కలిసి సాగర్ సిమెంట్ సంస్థకు చెందిన భూములను కంప్యూటరీకరణ లేకుండా పెండి ంగులో పెట్టినట్లు ఇటీవల సమస్యలను సాగర్ సిమెంట్ సంస్థల ప్రతినిధులు రెవెన్యూ వారికి పిర్యాదు చేయగా గ్రామస్థుల నుండి వివరాలు సేకరించి సమస్యలను పరిష్కరించడానికి తుమ్మకుంట గ్రామంలో విచారణ చేసినట్లు తహశీల్దార్ తెలిపారు. అదేవిధంగా మండలం లోని కొండబోయినపల్లె రెవెన్యూ పరిధిలో రీసర్వేను తహశీల్దార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మహిళల రక్షణ చట్టాలు, హక్కుల గురించి, ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడం గురించి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ తప్పెట డేవిడ్ అధ్యక్షతన ముండ్లమూరు మండల పరిషత్ కార్యాలయం నందు ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిబిఆర్సి రాష్ట్ర మహిళ ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ ఎం హేమలత మాట్లాడుతూ బాల్యంలో ఆడబిడ్డలకు వివాహాలు చేయరాదని ప్రతి మహిళ తల్లిగా, భార్యగా, బిడ్డగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న మన దేశంలో ఆడపిల్లలను రక్షించుకునేందుకు నేటికీ చట్టాల మీద ఆధారపడవలసి రావడం దురదృష్టకరమని అన్నారు. నేటి సమాజ అభివృద్ధిలో స్త్రీ పాత్ర ఎంతో ప్రముఖమైనదని ఆమె కొనియాడారు. మండల వెలుగు కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ కె.కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి మహిళా అబివృద్ధి ద్వారా వారి జీవన ప్రమాణాలు పెంచుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందినప్పుడే మన కుటుంబాలు సమాజం అభ్యర్థి చెందుతుంది ఆయన తెలియజేశారు. గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి టీ.శాంతి ప్రియ మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి,గృహహింస వ్యతిరేక చట్టం మహిళలు ఆరోగ్య భద్రత శ్రేయస్సుకు హాని కలిగించటం మహిళలను శారీరకంగా మానసికంగా బాధించడం. వరకట్నం కోసం డిమాండ్ చేయడం లైంగిక వేధింపులకు గురి చేయటం, అశ్లీల విషయాలను చూడడానికి బలవంతం చేయటం, మగ పిల్లలను కనాలని చెప్పటం నేరమని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళలు పాల్గొన్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతిని కలిసిన కదిరి పార్థసారథి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మిదేవిని కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారధి కలిశారు. బుధవారం గుంటూరు లామ్‌లోని ప్రైవేటు వ్యవసాయ కళాశాలల కరస్పాండెంటుల సమావేశంలో కదిరి పార్థసారధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాలాలకు సంభందించిన పలుఅంశాలపై సమావేశంలో చర్చించి ప్రైవేటు వ్యవసాయ కళాశాలల సమస్యలను వివరించి అభివృద్ధికి సహకరించాలని విశ్వవిద్యాలయం ఉపకులపతిని కోరారు. ఈ సమావేశంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మిదేవి, కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, మాజీ మంత్రి, శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల కరస్పాండెంట్ పల్లె రఘునాథరెడ్డి, ఎచ్చెర్ల వ్యవసాయ కళాశాల కరస్పాండెంట్ మూర్తి, యన్.యస్.కళాశాల కరస్పాండెంట్ చంద్రమౌళి, జెసి దివాకరరెడ్డి కళాశాల కరస్పాండెంట్ జానకిరాంరెడ్డి, బద్వేల్ కళాశాల కరస్పాండెంట్, యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

కూచిపూడి గ్రామపంచాయతీ నూరు శాతం ఇంటి పన్ను వసూలు

అమృతలూరు,(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటి పంచాయతీగా అమృతలూరు మండలం కూచిపూడి గ్రామపంచాయతీ నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేసి రికార్డు సృష్టించిందని బాపట్ల జిల్లా డిపిఓ ప్రభాకర్ అన్నారు.బుధవారం అమృతలూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన నిజాంపట్నం ఈఓపిఆర్ డి మాకినేని రవిశంకర్ అమృతలూరు మం డలం ఈఓపిఆర్ డి గా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమ సమావేశ ంలో డిపిఓ ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈఓపి ఆర్డి రవిశంకర్ కు అబినందనలు తెలిపి డిపిఓ ప్రభా కర్,డిఎల్పిఓ శ్రీనివాస న్,ఎంపీపీ నరేంద్ర కుమార్,ఎంపీడీవో మారుతి శేషమాంబలు సత్కారం చేశారు.ఈ సందర్భంగా డిపిఓ ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పంచాయ తీలు అమృతలూరు మండలం కూచిపూడి గ్రామపంచా యతీని ఆదర్శంగా తీసుకుని నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి బి.తిరుమలరావుని కూడా డిపిఓ ప్రభాకర్, డీఎల్పి ఓ శ్రీనివాసన్,ఎంపీపీ రాపర్ల నరేంద్ర కుమార్,ఎంపీడీవో బి మారుతి శేషమాంబ,ప్రత్యేకంగా సన్మానించారు.అనంతరం అమృతలూరు మరియు పరిసర గ్రామాల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్లను డిపిఓ,డీఎల్పిఓ,ఎంపీడీవో తదితరులు పరిశీలించారు.

మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

దర్శి, మేజర్‌న్యూస్: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కో-ఆర్డినేటర్ గుంటూరు నాగమణి అధ్యక్షతన దర్శి మండల పరిషత్ కార్యాలయం నందు ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న దర్శి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై.కృష్ణమూర్తి మాట్లాడుతూ మహిళ స్వయం కృషితో వారి ఆర్థిక అభివృద్ధి మెరుగుపరచుకొనుటకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని అలాగే బాల్యంలో ఆడబిడ్డలకు వివాహాలు చేయరాదని . ప్రతి మహిళ తల్లిగా, భార్యగా, బిడ్డగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న మన దేశంలో ఆడపిల్లలను రక్షించుకునేందుకు నేటికీ చట్టాల మీద ఆధారపడవలసి రావడం దురదృష్టకరమని అన్నారు. డిబిఆర్‌సి రాష్ట్ర మహిళా ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ ఎం.హేమలత మాట్లాడుతూ నేటి సమాజ అభివృద్ధిలో స్త్రీ పాత్ర ఎంతో ప్రముఖమైనదని, ప్రతి మహిళా అబివృద్ధి ద్వారా వారి జీవన ప్రమాణాలు పెంచుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందినప్పుడే మన కుటుంబాలు సమాజం అభ్యర్థి చెందుతుంది ఆమె తెలియజేశారు. దర్శి మెప్మా మేనేజర్ వై.రవీంద్ర మాట్లాడుతూ సమాజాభివృద్ధిని ఆ సమాజంలో మహిళల అభివృద్ధితో లెక్కిస్తానని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్న మాటలను గుర్తు చేశారు. మండల హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షేక్ షాకీర్ బాషా మాట్లాడు తూ ప్రతి మహిళ గౌరవంగా ఉండాలంటే ప్రభుత్వం ప్రవేశపెడుతున్న గృహాలు, మరుగుదొడ్ల నిర్మాణం చేసుకున్నప్పుడు సమాజంలో ఆడపిల్లల పట్ల వివక్షత ఉండదని, వారి గౌరవంగా జీవించడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలం లోని వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళలు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాల వారికి దుకాణాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో కూరగాయలు, ఆకుకూరలు పండించే రైతులు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా రైతు బజార్‌లో ఆరోజు ఉన్న ధరకు విక్రయించుటకు అవకాశం కల్పించామన్నారు జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్.స్వయం సహాయక సంఘాల వారు ఎవరైనను రైతు బజార్, బాపట్ల యందు స్టాల్ కావలిసిన వారికి నెల వారి అద్దె ప్రాతిపదికిన కేటాయిస్తామన్నారు. బాపట్ల రైతు బజార్ యందు కూరగాయలు అమ్ముకొనుటకు స్టాల్ కావలిసిన వారు ఎస్టేట్ ఆఫీసర్ వారిని లేదా సహాయ మార్కెటింగ్ సంచాలకులు, బాపట్ల వారిని సంప్రదించమని కోరారు. ఏమైన సందేహాలు వున్న యెడల ఈ ఫోన్ నెం: 9989316073, 9182361429.

మాజీ ఎమ్మెల్యే 'అన్నా'కు సన్మానం

మార్కాపురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గ వైకాపా వాణిజ్య విభాగం అధ్యక్షుడుగా నియమితులైన బొగ్గరపు శేషగిరిరావు బుధవారం మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్సీపి మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబుని మర్యాదపూర్వకంగా కలిశారు. బొగ్గరపు శేషగిరిరావు మాట్లాడుతూ నామీద పెట్టిన బాధ్యతను తూచా తప్పకుండా నిర్వర్తిస్తానని అన్నా రాంబాబు తెలియచేశారు.

జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులు ప్రారంభం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: జ్ఞానజ్యోతి 120 రోజుల శిక్షణా కార్యక్రమమును కర్లపాలెం మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు ఎంవీరాజుపాలెం హైస్కూల్ లో నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని ఎరిమెంటరీ' సెకండరీ విద్యలో పునాది ,అభ్యసనం యొక్క నాణ్యతను మెరుగుపరచడంపై దృష్టి సారించడ జరుగుతుందని, పిల్లలు పాఠశాలకు వెళ్ళడానికి సిద్ధం చేయడమే దీని లక్షణమని ఎంపీడీఓఅద్దురి శ్రీనివాసరావు తెలియజేసారు .ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ లు మనోరంజని విజయశ్రీ,ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్ రెడ్డి , డి ఆర్ పి ఎస్ లు గుడారు అంకయ్య,బుర్ల. రాజేష్,సూపర్వైజర్ ఎం. నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: రొయ్యల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని గుంటూరు కృష్ణ అవంతి ఫీడ్స్ మార్కెటింగ్ రీజనల్ మేనేజర్ పి.ఎస్.ఎన్ మూర్తి అన్నారు.కర్లపాలెం పెద్దింటమ్మ తల్లి కల్యాణ మండపంలో అవంతి ఫీడ్స్,పి వి ఎంటర్ ప్రైజెస్ సంయుక్త ఆధ్వర్యంలో సాంకేతిక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా టైగర్,వనామి రొయ్యల మెళుకువలు,సీడ్ ఎంపిక,అంతర్జాతీయ మార్కెటింగ్ వ్యవహారా లు,ఎగుమతులు, దిగుమతులు, సీడ్ ల వ్యత్యాసాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టాస్ మేనేజర్ ఎన్. నరేంద్ర బాబు,రైతులు మంతెన వాసురాజు, నాయుడు వెంకట నారాయణ, అక్కల రమణారెడ్డి, బిస్వాల్, సూరిబాబు, నాగరాజు,రవి, కృష్ణంరాజు,సూర్యవంశీ కృష్ణబాబు,నర్రా శ్రీనివాసరావు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

అన్నా, కేపీలను సన్మానించిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మార్కాపురం, గిద్దలూరు వైకాపా ఇన్చార్జులు అన్నా వెంకట రాంబాబు, కేపీ నాగార్జున రెడ్డి లను బుధవారం వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కె.వి. రమణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు కప్పి , బొకేలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకంతో వైకాపా రాష్ట్ర కార్య దర్శి పదవి అప్పగించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన అన్నా వెంకట రాంబాబు, కేపీ నాగార్జున రెడ్డి లకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి తన శక్తికి మించి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అన్నా వెంకట రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డిలను కలిసిన వారిలో కంభం మాజీ ఏఎంసీ చైర్మన్ వై వెంకటేశ్వర్లు, మంగాపురం సర్పంచ్ ప్రకాష్ రెడ్డి, పాములపాడు సర్పంచ్ పేరం కోదండరామిరెడ్డి ఉన్నారు.

మున్సిపల్ కార్మికులను ఆప్కాస్‌లో కొనసాగించాలి

ఫెడరేషన్(CITU)
కనిగిరి నగర పంచాయితీ

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట బుధవారం తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సిహెచ్ రవి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు మరియు కాంట్రాక్టు కార్మికులను ఆప్కాస్‌లో కొనసాగించాలన్నారు. సమ్మె కాలానికి సంబంధించిన 16 రోజుల వేతనాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు వారాంతపు సెలవులు అమలు చేయాలని కోరారు. కరోనా కార్మికులను అప్కాస్‌లో చేర్చాలని, బదిలీ కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సిహెచ్ లక్ష్మయ్య, జి.ఓబయ్య, జె.చార్లెస్, గరటయ్య, రవణమ్మ, రోజమ్మ, గురవమ్మ, సిఐటియు నాయకులు ఆర్ ఏడుకొండలు, నరేంద్ర, ఐద్వా నాయకులు ఎస్‌కే బషీర పాల్గొన్నారు.

న్యాయాధికారి డాక్టర్ యడవల్లి లక్ష్మణరావును కలసిన మున్సిపల్ చైర్మన్

కనిగిరి, మేజర్‌న్యూస్: ఇటీవల హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన తర్వాత మొదటసారిగా బుధవారం కనిగిరికి విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ యడవల్లి లక్ష్మణరావును కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ దానియేలు జోసఫ్ మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ న్యాయమూర్తి యడవల్లి లక్ష్మణరావుది ఉమ్మడి ప్రకాశం జిల్లా కనిగిరి స్వస్థలం అని ప్రాథమిక విద్య ప్రకాశం జిల్లాలో సాగిందని నెల్లూరు వీఆర్ న్యాయ కళాశాలలో న్యాయశాస్త్రం అభ్యసించి క్రిమినల్ లా, కంపెనీ లాలో బంగారు పతకాలు సాధించారని అన్నారు. ఉమ్మడి ప్రకాశంజిల్లాతో పాటు నెల్లూరు, కావలిలో న్యాయవాదిగా ప్రాక్టీసు చేశారని 2014లో జిల్లా జడ్జిగా ఎంపికై ప్రస్తుతం హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన సందర్భంగా కనిగిరి ప్రాంత ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదోన్నతుల పొంది కనిగిరి ప్రాంత కీర్తి ప్రతిష్టలు చాటలని ఆకాంక్షించారు.

ఆక్రమణదారులపై భూకబ్జా కేసు నమోదు చేయాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిసి కేశవరావు

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలో, మండల పరిధిలో చెరువులు, చెరువు వాగులు, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న ఆక్రమణదారులపై భూకబ్జా కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిసికేశవరావు డిమాండ్ చేశారు. బుధవారం కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని చెక్ పోస్ట్ వద్ద 493లో వాగు ఆక్రమించి పిల్లర్లు వేశారన్నారు.కొత్తూరు పరిధిలోని వాగు వద్ద 538, 540 సర్వే నెంబర్లలో బేస్ మట్టం వేశారని,తుమ్ముకుంట పరిధిలో 96 97, 98 సర్వే నెబర్లలో వాగును ఆక్రమించారని తెలిపారు.వెన్నెల అపార్ట్మెంట్ వెనక చెక్ డాంకు అడ్డంగా, వాగును ఆక్రమించి కట్టడాలు కడుతున్నారని తెలిపారు. శంకవరం పరిధిలో 419 సర్వే నెంబర్‌లోని వాగును ఆక్రమించి మట్టి తోలారన్నారు. మంగళిమాన్యంలో 488 సర్వే నెంబరు భూమి ఆక్రమణకు గురైందన్నారు. వృద్ధాశ్రమం వద్ద 191 సర్వే నెంబర్ లో స్టేటస్ కో ఉండగా విద్యుత్ స్తంభాలు వేసారన్నారు.సురా పాపిరెడ్డి నగర్ లో 894, 895 సర్వే నెబర్ లలో ప్రభుత్వ అవసరాల కోసం వదిలిన ఎనిమిది ప్లాట్ లను ఆక్రమించే విక్రయించడం జరిగిందన్నారు.వాగులు వంకలు ఆక్రమణలకు గురి కవడం ఇటీవల కనిగిరి పట్టణం వరద ముంపుకు గురైందని తెలిపారు. రాబోవు కాలంలో ఆక్రమణలను కట్టడి చేయకపోతే కనిగిరి ప్రమాదాన్ని ఎదుర్కోనాల్సి వస్తుందని పేర్కొన్నారు. మున్సిపల్, ఇరిగేషన్, రెవిన్యూ సమన్వయ లోపం వలన ఆక్రమణలు పెరిగిపోయాయి అన్నారు. రెవిన్యూ అధికారులు పరిశీలనకే పరిమితమవుతుండగా ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు తమకేం సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారని ఫలితంగా అధికార ప్రతిపక్ష నాయకులు రియల్ వ్యాపారుల అవతారం ఎత్తి ఆక్రమాలకు తెగబడుతున్నారని విమర్శించారు.

ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి భూ అక్రమాలపై సిట్ ఏర్పాటు చేసి అక్రమార్కులపై భూ కబ్జా కేసులను నమోదు చేయాలని లేకుంటే రాబోవు కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమంచే పట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు మాలకొండయ్య, ఆర్ ఏడుకొండలు, నరేంద్ర, ఎస్ కే బషీర, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్‌లో నిజాలు నిగ్గుతేల్చాలి: దళిత నాయకులు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలో ఇటీవల జరిగిన ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన స్థలం అక్రమ రిజిస్ట్రేషన్‌లో రెవెన్యూ, పంచాయతీ, సబ్ రిజిస్టర్ శాఖలలో పనిచేసే అధికారులు కూడా ఉన్నారు. అయితే ఆ అక్రమ రిజిస్ట్రేషన్‌లో జరిగిన విచారణలో సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్ యర్రగొండపాలెం వచ్చి స్వయంగా రికార్డులను పరిశీలించారు. అక్రమ రిజిస్ట్రేషన్ జరిగిన స్థలాన్ని పరిశీలించారు. ఆ రిజిస్ట్రేషన్ జరగటానికి సహకరించిన తహసిల్దార్, వీఆర్వో,సర్వేయర్, పంచాయతీ కార్యదర్శి, సబ్ రిజిస్టర్ కార్యాలయంలోని మరో ఇద్దరు అధికారుల చేత విడివిడిగా స్టేట్మెంట్లు తీసుకున్నారు. అనంతరం నివేదికను జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్అన్సారియా అందజేశారు. కాగా మంగళవారం దళితులైన తహసిల్దార్, వీఆర్వో, సర్వేలను మాత్రమే సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇది చాలా బాధాకరం ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌లో సంతకాలు చేసిన మరో రెండు శాఖల అధికారులు కూడా ఉన్నారు. అయితే వారిని సస్పెండ్ చేయకపోవడం కనీసం మందలించకపోవడం పలు విమర్శలకు తావి స్తుంది. ఇదంతా చూస్తుంటే కేవలం దళితులపై వేటు వేసేందుకే జరిగిన తంతుగా కనిపిస్తుంది. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని తాము డిమాండ్ చేస్తున్నామని ఎమ్మార్పీఎస్ నేతలతో పాటు దళిత సంఘ పేర్కొన్నారు.

బుధవారం యర్రగొండపాలెం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో వారు అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారమంతా కుండ బద్దలు కొట్టినట్లు వెల్లాబుచ్చారు. అగ్రవర్ణాలకు చెందిన అధికారులే ఇందులో కీలకంగా పని చేశారని ఆరోపించారు. అయితే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం దళితులైన ముగ్గురు ఉద్యోగులపై వేటు వేయడం ఎంతవరకు సబబు ఉన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని లోతైన విచారణ చేయాలని జరపాలని కోరారు.విచారిస్తే అసలు దోషులు బయటికి వస్తారని వెలిబుచ్చారు. ఆ అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో తెరవెనుక చాలా మంది ఉన్నారని లోతుగా విచారణ జరిపి నిజాన్ని బయటకు తీయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గర్నెపూడి వినయ్ కుమార్,రాచేటి ప్రసాద్‌రావు, అడిపి సుందర్ కుమార్, మెడ బలిమి చెన్నకేశవులు, తుమాటి వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాసులు, బోప్పూరి అబ్రహం, ముటుకురి రాజు, సిద్దేల నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

బహుళ భాషలపై విద్యార్థులకు అవగాహన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యార్థులు బహుళ భాషలపై అవగాహన కలిగి ఉండాలని ఎంఇఓ ఆర్.కొండారెడ్డి అన్నారు. బుధవారం సిఎస్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భాషాదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ విద్యార్థులు బహుళ భాషల పట్ల అవగాహన కలిగి ఉండటం వలన దేశంలో విభిన్న సంస్కృతుల పట్ల సులభతరంగా అవగాహన కలుగుతుందని అదేవిధంగా ముఖ్యంగా సైన్స్, గణితం, సాంఘికశాస్త్రం వంటి అంశాలపై అవగాహన భాషలపై పట్టు సాధించవచ్చని విద్య, సాంకేతిక, శాస్త్ర రంగాల్లో రాణించడానికి భాషలపై అవగాహన ఉపయోగపడుతున్నట్లు అన్నారు. కార్యక్రమంలో ఎంఇఓ కొండా రెడ్డి, ఇంచార్జి హెచ్‌యం లక్ష్మణరావు, సీఆర్పీ సతీష్,విద్యార్థులు పాల్గొన్నారు.

దేవాలయ శాఖ ఈవో నర్రా నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన ఒగ్గు

పొదిలి ,మేజర్ న్యూస్: దేవాలయ శాఖ ఈవో నర్రా నారాయణరెడ్డిని బుధవారం ఆర్యవైశ్య సంఘం నాయకులు కాబోయే శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శివరాత్రి ఏర్పాట్లు గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మద్దిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభను చాటుకుని బుధవారం నాడు బహుమతులను అందుకున్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాల వారు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లావ్యాప్తంగా 385 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో మూడు బహుమతులను మద్దిపాడు కళాశాల విద్యార్థులను గెలుచుకొని వారు ప్రతిభను ను చాటుకున్నారు. ఈ పోటీలలో భారత రాజ్యాంగము, పర్యావరణ పరిరక్షణ అను విషయముకు సంబంధించి వ్యాసరచన పోటీ నిర్వహించగా దీనిలో మద్దిపాడు కళాశాల లో జూనియర్ బై.పీ.సీ చదువుతున్న కె .ప్రణీత అనే విద్యార్థిని జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతిని గెలుచుకొని 71116 రూపాయలు ను కైవసం చేసుకున్నారు. ఇరువురు జూనియర్ సి.ఈ.సి చదువుతున్న శ్రీలత,అరుణ విద్యార్థినిలు కన్సోలేషన్ బహుమతులు గెలుచుకున్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి జిల్లా స్థాయిలో బహుమతులను గెలుచుకోవటం సభలో పలువురు వక్తలు ప్రసంసించారు. ప్రతిభ కనబరిచి కళాశా కు జిల్లా స్థాయిలో మంచి పేరును తీసుకువచ్చినందుకు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ పి.డి.ఆదినారాయణ లతోపాటు కామర్స్ అధ్యాపకురాలు ప్రవీణా రాణి మిగిలినటువంటి బోధన సిబ్బంది వీరిని అభినందనలతో ముంచేశారు.